www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
28.09.2024
సంపుటి:2 సంచిక:333

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## సీఎం సహాయనిధికి రిలయన్స్ భారీ విరాళం

- 20 కోట్లు అందజేత
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెక్కు
- అందజేసిన రిలయన్స్ ప్రతినిధులు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఈ నెల మొదటి వారంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వరదలు బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, వరదలకు ప్రాణనష్టంతో పాటుగా భారీగా ఆస్తి, పంట నష్టం కూడా వాటిల్లింది. వరదల కారణంగా ఎందరో నిరాశ్రయులయ్యారు. సర్వస్వం కోల్పోయి

..మిగతా 2 లో

## పొంగులేటి నివాసంలో
# ఈడీ రైడ్స్
### భారీగా నగదు సీజ్

- కౌంటింగ్ మిషన్లతో నగదు లెక్కింపు
- టీడీఎస్ ఎగ్గొంటేందుకు ప్రయత్నించారని ఆరోపణలు
- ఢిల్లీ నుంచి రంగంలోకి బృందాలు
- కేంద్రబలగాల సహకారంతో సోదాలు



> "తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు పెద్ద ఎత్తున నగదు లభించినట్లుగా తెలుస్తోంది. ఈడీ అధికారులు మొదట ఓ నోట్స్ కౌంటింగ్ మెషిన్ ను తెప్పించుకున్నారు. ఓ గంట తర్వాత మరో మెషిన్ ను తెప్పించుకున్నారు. దీంతో నగదు లెక్కబెట్టడానికి పెద్ద మొత్తంలో ఉండటంతోనే ఇలా నోట్ల కౌంటింగ్ మెషిన్లను తీసుకెళ్లారని భావిస్తున్నారు.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పొంగులేటి శ్రీనివాసరెడ్డి బడా కాంట్రాక్టర్. ఆయనకు రాఘవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఉన్నాయి. ప్రాజెక్టులు, రియల్ ఎస్టేట్ తో పాటు అనేక వ్యాపారాలు ఉన్నాయి. తమ గ్రూపునకు చెందిన టీడీఎస్ కట్టకుండా..ఎగ్గొట్టేందుక మూడు బోగస్ కంపెనీల నుంచి ఫేక్ లావాదేవీలు సృష్టించారన్న ఫిర్యాదులు రావడంతో ఈడీ అధికారులు పొంగులేటి కంపెనీలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారని చెబుతున్నారు. నేరుగా ఢిల్లీ నుంచి వచ్చిన బృందాలతో.. కేంద్ర బలగాల రక్షణతో సోదాలు నిర్వహిస్తున్నారు. మొత్తం పదిహేను చోట్ల సోదాలు జరుగుతుండటంతో..రెండు రోజుల పాటు సాగవచ్చని అంచనా వేస్తున్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో ఆయన కీలక మంత్రి కావడంతో.. ఇక్కడ ఈడీ అధికారులకు కూడా సమాచారం లేకుండా..కేంద్ర బలగాలతో సహా ఢిల్లీ నుంచి వచ్చి .. సోదాలు చేస్తున్నారు. సోదాలు ముగిసిన తర్వాత ఈడీ అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది. సాధారణంగా ఇలాంటి సోదాలు అంతర్గతంగా జరిగిపోతాయి. ఎలాంటి సమాచారం బయటకు ఇవ్వరు. ఈడీ నేరుగా తాము ఫలానా వారిపై దాడులు చేశామని కూడా చెప్పదు. అయితే హైదరాబాద్‌లో దాడులు చేశామని ఇంత నగదు స్వాధీనం చేసుకున్నాం.. ఇన్ని అక్రమాలను గుర్తించామని మాత్రం ప్రకటిస్తూంటారు. దాన్ని బట్టి ఎంత దొరికిందని తేలే అవకాశం ఉంది.

# రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం

- 2 లక్షల రుణమాఫీ పూర్తి చేయాల్సిందే
- మేం నాట్ల నాడే రైతు బంధు ఇచ్చెటోళ్లం
- ఇప్పుడు కోత దశకు వచ్చినా ఇస్తలేరు
- 11 సార్లు రైతు బంధు ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది
- మాజీ మంత్రి హరీశ్ రావు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ జరిగే వరకు నేను నిద్రపోను, రేవంత్ రెడ్డిని నిద్రపోనీయను అంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా చేపట్టారు. రూ.2 లక్షల రుణమాఫీతోపాటు రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. ధర్నాలో మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతుబంధు కేసీఆర్ హయంలో నాట్లకు రైతుబంధు అందిస్తే, ఈ ప్రభుత్వం పంట కోతకు వచ్చినా రైతుబంధు ఇవ్వలేదని మాజీ మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ సర్కారు దొంగరాత్రి కరెంట్ ఇస్తుందని, కానీ కేసీఆర్ కడుపు నిండా 24గంటల కరెంట్ ఇచ్చిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు వచ్చిన 24 గంటల కరెంటు.. ఇప్పుడెందుకు వస్తలేదని ఆయన ప్రశ్నించారు. కరోనా సమయంలోనూ రైతు బంధుకు సమయం ఇచ్చినమన్నారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయని, ఈ వానాకాలం ఆయన చెప్పిన రూ.7,500 లేవని, గతంలో ఇచ్చిన రూ.5 వేలు లేవని మండిపడ్డారు. రైతు బంధు ఇవ్వకుండా రైతులను అప్పులపాలు చేస్తున్నారని విమర్శించారు. కుంటిసాకులు, అబద్ధాలతో కాలం గడుపుతున్నారని అన్నారు. కేసీఆర్ 11 సార్లు సమయానికి రైతు బంధు ఇచ్చిండని, వద్దు కొంటే మూడు రోజుల్లో పైసలు వేసిండని చెప్పారు. కేసీఆర్ రైతు విలువ, రైతు భూమి విలువ పెంచిండని, కానీ కాంగ్రెస్ వచ్చినంక రైతు విలువ తగ్గిందని, భూమి విలువ తగ్గిందని హరీశ్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం కూలిపోయిందంటున్న రేవంత్ రెడ్డి వచ్చి

..మిగతా 2 లో



## మేము నిర్మిస్తే కాంగ్రెస్ కూల్చేస్తుంది

- తమది నిర్మాణం, కాంగ్రెస్ ది విధ్వంసం
- లక్షల నిర్మాణాలు మావి అయితే, లక్షల కూల్చివేతలు మీవి
- మాజీ మంత్రి కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మూసీ నది సాక్షిగా మహా నగరంలో కేసీఆర్ లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇచ్చారని, కాంగ్రెస్ విష ప్రచారాలు, అబద్ధాలు అనడానికి మరో సాక్ష్యం ఇదేనని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తాము నిర్మించిన నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమది నిర్మాణం, కాంగ్రెస్ ది విధ్వంసం అని మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. లక్షల నిర్మాణాలు తమవి అయితే, లక్షల కూల్చివేతలు మీవి అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇళ్లు కట్టలేదన్నారని, ప్రజలను మభ్యపెట్టాలని అనుకున్నారని విమర్శించారు. మరి లక్ష ఇళ్లు రాత్రికి రాత్రి ఎక్కడ నుంచి పుట్టుకొచ్చాయని ప్రశ్నించారు. మీ పాలనలో మీ అధికారులే మీ టేబుల్ ముందు పెట్టిన 'డబుల్' లెక్కలు చూసి మతిపోతుందా అని అడిగారు.

## బడి పిల్లలకు చారిత్రక ప్రదేశాల సందర్శన ఫ్రీ

- పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం
- చారిత్రక కట్టడాలను కాపాడుకుంటాం
- సంక్షేమంతోపాటూ పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టిస్తాం
- పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

..మిగతా 2 లో





## హైడ్రా పేరుతో ప్రభుత్వం హైడ్రామా

- నోటీసులు వచ్చినంత మాత్రాన భయపడాల్సిన పని లేదు
- బీజేపీ అండగా ఉంటుంది
- కేసీఆర్ పనితీరు తెలుసుకోవడానికి ఆరేళ్ల ఐతే
- రేవంత్ రెడ్డి పాలన తెలుసుకోవడానికి కేవలం ఆరు నెలల్లోనే తేలిపోయింది
- ఎంపీ ఈటల రాజేందర్

..మిగతా 2 లో

# డిప్యూటీ సీఎం ఇంట్లో చోరీ

- తాళం పగలగొట్టి బంగారు, వెండి ఆభరణాల అపహరణ
- పశ్చిమబెంగాల్ లో దొరికిన దొంగలు
- ఖరగ్ పూర్ కోర్టులో హాజరు పరచనున్న పోలీసులు
- ఉప ముఖ్యమంత్రి ఇంట్లో దొంగలు పడటంపై సర్వత్రా చర్చ



..మిగతా 2 లో



# పోస్టర్లు, బ్యానర్లు బ్యాన్

- జీహెచ్ఎంసీ సంచలన నిర్ణయం
- వాల్ పోస్టర్లకు కూడా నో..
- అనుమతి పొందిన ప్రాంతాల్లో హోర్డింగులకు ఓకే
- మరి అధికార పార్టీ నేతలపై తీసేస్తారా?
- ఆమ్రపాలి నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ లో ఇకపై పెద్ద పెద్ద బ్యానర్లు, పోస్టర్లు, కటౌట్లు పెట్టడానికి వీల్లేదు. వీటిపై జీహెచ్ఎంసీ నిషేధం విధించింది. వాల్ పోస్టర్లు కూడా వేయడానికి వీల్లేదని తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. పబ్లిక్ ప్లేస్‌ల్లో గోడలపై అనవసర రాతలను కూడా నిషేధిస్తున్నట్టు తెలిపింది. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి హెచ్చరించారు. సినిమాల పోస్టర్లు కూడా అతికించకుండా చూడాలని డిప్యూటీ కమిషనర్లకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. అనుమతి పొందిన ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ హోర్డింగ్‌లను అద్దెకు ఇస్తుంది. అధికారికంగా వీటి నిర్వహణ ఉంటుంది. అయితే అనుమతి లేకుండా నగరంలో చాలా చోట్ల ఇలాంటి హోర్డింగ్‌లు కనపడుతుంటాయి. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్టు బ్యానర్లు, ఫ్లెక్సీలు కూడా రోడ్డు పక్కనే కడుతుంటారు. వీటి వల్ల ట్రాఫిక్‌కి

..మిగతా 2 లో

## నార్సింగి లో మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం

- సందడి చేసిన సినీనటి సంయుక్త మీనన్
- నిత్య నూతన వెరైటీ లతో అతిపెద్ద షాపింగ్ మాల్ గా మాంగళ్య
- స్టోర్ ను ప్రారంభించడం ఆనందంగా ఉంది



..మిగతా 2 లో

# నా మతం మానవత్వం

- ఏపీలో రాక్షస రాజ్యం
- దేవుడి దర్శనానికి వెళ్తుంటే అడ్డుకుంటారా?
- నోటీసులు ఇచ్చి రాజకీయం చేస్తారా?
- వాడని నెయ్యిపై చంద్రబాబు రాజకీయం
- ఇవి కేవలం డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే
- పక్క రాష్ట్రాల నుంచి బీజేపీ శ్రేణులను తీసుకొచ్చారు
- రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు
- వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:**

ఏపీలో రాక్షస రాజ్యం నడుస్తోందంటూ చంద్రబాబు క్షుద్ర రాజకీయాలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేవుడి దర్శనానికి వెళ్తామంటే అడ్డుకునేందుకు చూస్తున్నారని.. నోటీసులు ఇచ్చి అడ్డుకునే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. 'రాష్ట్రంలో గతంలో ఎన్నడూ చూడని రాక్షస రాజ్యం నడుస్తోంది. దేవుడి దగ్గరకు వెళ్లే కార్యక్రమాన్ని కూడా అడ్డుకునే మనస్తత్వం నా రాజకీయ జీవితంలో ఏనాడూ చూడలేదు. దేవుడి దర్శనానికి వెళ్తుంటే కూడా అడ్డుకుంటున్నారు. అందుకే ఇది రాక్షస రాజ్యం.ఇంకా ఆశ్చర్యం ఏమిటంటే.. వైయస్సార్‌సీపీకి చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులకు నోటీసులు ఇచ్చారు. ఇక ఆ నోటీసులో ఏం రాశారంటే అంటూ.. చదివి వినిపించారు. 'మాజీ సీఎం వైయస్ జగన్ తిరుమల తిరుపతి సందర్శనకు, సదరు కార్యక్రమానికి అనుమతి లేనందున, మీ ఆధ్వర్యంలో కార్యకర్తలతో, మరియు మీ సొంత వాహనాల్లో బయలుదేరి తిరుపతి

..మిగతా 2 లో





# బొడుప్పల్ వేదికగా కాంచీపురం మంగళగౌరీ షాపింగ్ మాల్

**- ఆవిష్కరించిన సినీ నటి కృతిశెట్టి**

**విశాలభారతి, హైదరాబాద్ :** బొడుప్పల్ వేదికగా ప్రముఖ షాపింగ్ మాల్ కాంచీపురం మంగళగౌరీ అందుబాటులోకి వచ్చింది. శుక్రవారం పిల్లర్ నం. 81, పీర్జాదిగూడ, బోడుప్పల్లో తమ సరికొత్త షోరూమ్ ను ఆవిష్కరించారు. అత్యుత్తమైన షోరూముల్లో ఒకటైన మంగళగౌరి షాపింగ్ మాల్... కుటుంబంలోని అన్ని తరాల వారి అభిరుచులకు అనువుగా అద్భుతమైన షాపింగ్ అనుభూతిని ఒకేచోట అందజేసేలా ప్రారంభించారు. ఇందులో అత్యంత విస్తారమైన శారీస్, మెన్స్వేర్, ఉమెనే వేర్, కిడ్స్వేర్ అందుబాటులో ఉన్నాయి.

ప్రముఖ సినీతార కుమారి కృతిశెట్టి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృతిశెట్టి మాట్లాడుతూ "అద్భుతమైన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం నాకెంతో ఆనందంగా ఉంది" అంటూ ఇంత అందమైన, అన్ని బ్రాండులూ అందుబాటులో ఉండే అత్యంత సౌకర్యవంతమైన షోరూమ్ను బోడుప్పల్లో నెలకొల్పినందుకు డైరెక్టర్లను అభినందించారు. ఈ సందర్భంలో కృతిశెట్టి మంగళగౌరి షాపింగ్ మాల్ వారి ప్రారంభోత్సవ మరియు దసరాదీపావళి ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారులను కోరారు. ఈ ఆఫర్ అన్ని రకాల వస్త్రాలపై అందుబాటులో ఉండటం విశేషం. మంగళగౌరి షాపింగ్ మాల్ సంస్థ డైరెక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ వెడ్డింగ్ కలెక్షన్స్ లో సరసమైన ధరలకు నాణ్యమైన వస్త్రశ్రేణి ఉత్పత్తులను అందజేయడం తమ లక్ష్యమన్నారు. తమ షోరూమ్ లో అన్ని తరాల కుటుంబసభ్యుల అభిరుచులకు సరిపడే 4 లక్షల వెరైటీలు లభిస్తున్నాయనీ, ముఖ్యంగా వివాహాది శుభకార్యాలకు, ప్రత్యేకమైన వేడుకలకు మంగళగౌరి షాపింగ్ మాల్ ఎంతో సౌకర్యంగా ఉంటుంద"ని కృష్ణమూర్తి అన్నారు. శారీ కలెక్షన్స్ లో అనేక రకాల పట్టుచీరలు ప్రత్యేకంగా ఉన్నాయని, వీటిలో కంచిపట్టు, ధర్మవరం, ఆరణి, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, మహేశ్వరి, కోయంబత్తూరు, కోల్కతా, బెనారస్, ఇంకా హైఫ్యాన్సీ శారీ వెరైటీలు, ప్యూర్ అర్గంజా, ప్యూర్ ఖాదీ జార్జెట్, ఫ్లోరల్ ప్రింట్స్, బిన్నీ క్రేప్ సిల్క్ వంటివి అనేక రకాలు లభిస్తున్నాయని, అదేవిధంగా విస్తృతమైన రకాలకు చెందిన మెన్స్వేర్, కిడ్స్వేర్, ఎత్నిక్వేర్ తమ వద్ద అందుబాటులో ఉన్నాయని కృష్ణమూర్తి మీడియాకి తెలిపారు. రానున్న పండగలు వివాహాది శుభకార్యాల సీజన్లకు బోడుప్పల్ వాసులు తమ మంగళగౌరి షాపింగ్ మాల్కి విచ్చేసి అద్భుతమైన ఆఫర్లతో పాటు సరసమైన ధరలకు నాణ్యమైన వస్త్రాలను కొనుగోలు చేయగలరని ఆకాంక్షించారు.





# మహిళలను గౌరవించుకోవడం మనందరి బాధ్యత

- ఆడబిడ్డలకు శ్రీనివాస్ రెడ్డి బతుకమ్మ కానుక
- మైలారం ఆడపడుచులకు చీరల పంపిణీ
- పురిటిగడ్డ మైలారంకు నేనెప్పుడూ సేవకుడినే
- ఎస్ఆర్ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి,విశాలభారతి:** ఆడపడుచులకు ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగకు పెద్దన్నలా మారి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మహిళలకు బతుకమ్మకానుకగా చీరలు పంపిణీ చేశారు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాయపర్తి మండలం మైలారంలో 700మంది మహిళలకు ఉచితంగా చీరలు అందించారు. ఈ సందర్భంగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..సృష్టికి మూలం అమ్మ.. ఆడబిడ్డలంతా సంతోషంగా జరుపుకునే పండగ బతుకమ్మ..ఇలాంటి పండగ సందర్భంగా చీరలు పంపిణీ చేసి ఆడబిడ్డల సంతోషంలో పాలుపంచుకోవడం పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు. మహిళలను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అన్నట్లుగా తాను ఎంత ఎదిగినా..ఎన్ని పేరుప్రఖ్యాతులు సంపాదించినా..నా పురిటిగడ్డ మైలారం కు ఎల్లప్పుడూ సేవకుడినేనని అన్నారు. కార్యక్రమంలో లేతాకుల మధుకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, కోల సంపత్, సాయి కిరణ్, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# నార్సింగి లో మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం

**హైదరాబాద్, విశాలభారతి:**

హైదరాబాదు నగరంలోని నార్సింగి లో మాంగళ్య షాపింగ్ మాల్ 21వ స్టోర్ ను సినీ నటి సంయుక్త మీనన్ శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి సంయుక్త మినన్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీ లతో అతిపెద్ద షాపింగ్ మాల్ గా మాంగళ్య అవతరించిందని అన్నారు.ఈ స్టోర్ ను నార్సింగి లో తను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. పట్టు, ఫ్యాన్సీ,కంచి,ధర్మవరం, ఉప్పాడ పట్టు చీరలతో పాటు, అధునాతన కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. కిడ్స్, ఎత్నిక్ వెర్ మెన్స్ అండ్ ఉమెన్స్ వివాహాది శుభకార్యములకు ధరించే ప్రత్యేక వస్త్ర ప్రపంచం మాంగళ్య షాపింగ్ మాల్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త మీనన్ షాపింగ్ మాల్ లోని పట్టు, ఫాన్సీ సెక్షన్లు ఎత్నిక్ వెర్ లేడీస్ జెంట్స్ కిడ్స్ వెర్ అంతా కలియతిరిగి సందడి చేసారు. ఈ ప్రాంత వాసులు దసరా షాపింగ్ మాంగళ్య లో చేయాలని అన్నారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు పి. ఎన్. మూర్తి, కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 12 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు 21 స్టోర్ లు ప్రారంభించాం అని అన్నారు.ఈ ఆదివారం రోజు హైదరాబాద్ నగరంలో మణికొండ లో ప్రారంభించబోతున్నాం, త్వరలో కర్ణాటక రాష్ట్రంలో కూడా మా స్టోర్లను విస్తరించబోతున్నాంఅని చెప్పారు.మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించడానికి ప్రధాన కారణం మా సొంత మగ్గాలపై తయారు చేయడంతో వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసం ఫణి, కాసం సాయి కృష్ణ, కాసం ధీరజ్, డాక్టర్ కాసం ప్రీతం, తొడుపునూరి అరుణ్ కుమార్, కార్తీక్, విశాల్, వరుణ్ పాల్గొన్నారు. తొలుత అందాల తార సినీనటి సంయుక్త మీనన్ ను చూడడానికి ఉదయం నుండి అభిమానులు, పరిసర ప్రాంత యువతి, యువకులు బారులు తీరారు. యువతి యువకుల కేరింతలతో షాపింగ్ మాల్ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. ముందుగా సంయుక్త మీనన్ అభిమానులను చూసి సందడి చేసింది.





# రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం

**మొదటిపేజీ తరువాయి**

రంగనాయకసాగర్, మాల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ చూడాలని సూచించారు. కాళేశ్వరంలో వంద బాగాలు ఉంటాయని, అందులోని ఒక్క భాగంలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం పోయిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ వచ్చి కాళేశ్వరం కట్టినంక రైతులు రెండు పంటలు పండిస్తున్నరని చెప్పారు. రెండు లక్షల మాఫీ, వడ్లకు బోనస్ అన్నారని, వచ్చిందా అని మాజీ మంత్రి ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు అన్ని పంటలకు బోనస్ అని, ఇప్పుడు సన్నాలు అంటున్నారని మండిపడ్డారు.





# బండి రమేష్ సమక్షంలో పదవి బాధ్యతలు చేపట్టిన పుష్పారెడ్డి

**కూకట్ పల్లి, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ జెండా అజెండా పేద ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసమే తప్ప ఏ ఒక్క నాయకుడి ప్రయోజనాల కోసం కాదని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. సందర్భంగాఈ సంధర్భంగా రమేష్ మాట్లాడుతూ హైడ్రా మీద నానాజీ చేసే నాయకులు తమ హయాంలోనే కుంటలు నాళాలు కబ్జాకు పాల్పడిన విషయంమర్చిపోయి పేద ప్రజల పేరుతో వారిని రెచ్చగొడ్తున్నారని రమేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భవిష్యత్ తరాలకు సాగునీరు ఉండాలంటే తప్పనిసరిగా చెరువుల సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కూకట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమితులైన పుష్పారెడ్డిని శుక్రవారం బండి రమేష్ సమక్షంలో అధికారి సత్యనారాయణచే భరత్ నగర్ కూరగాయల మార్కెట్లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బండి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సంపద సృష్టించడం, పేద ప్రజలకు పంచడం, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కోసం ప్రతిరోజు 18 గంటల పాటు శ్రమిస్తున్నారన్నారు . కాంగ్రెస్ పార్టీ కోసం కష్టించి పనిచేసే ప్రతి ఒక్కరికి పదవులు లభిస్తాయని ఎవరూ నిరుత్సాహానికి గురికా వద్దన్నారు.



# కాంగ్రెస్ నాయకులను సన్మానించిన వెంకటేష్ గౌడ్

**బాల్కొండ, విశాల భారతి:** హైదరాబాద్ రవీంద్ర భారతిలో బాల్కొండ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు వేంకటేష్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. పోరాట యోధులు చేనేత ముద్దుబిడ్డ తెలంగాణ స్వాతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి వేడుకలను హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుని,తెలంగాణ టీజీఎండిసి చైర్మన్ అనిల్ ఈరవత్రిని, తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ సొసైటీ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డిని,అనిల్ కుమార్ యాదవ్ ఆయన కలిసి సన్మానించారు.

# డిప్యూటీ సీఎం ఇంట్లో చోరీ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో సంచలన ఘటన చోటుచేసుకుంది. ఏకంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సొంత ఇంట్లో దొంగలు పడటం ఇప్పుడు సర్వత్రా కలకలంగా మారింది. ప్రస్తుతం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో ఆయన ఇంట్లో దొంగతనం జరగటం సంచలనంగా మారింది. హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 14లో ఉన్న భట్టి విక్రమార్క నివాసంలో.. దొంగలు పడ్డారు. ఇంటి తాళం పగులగొట్టి.. లోపల ఉన్న బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు కూడా ఎత్తుకెళ్లారు. అయితే.. ఇంట్లో నగదు, బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించిన విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు.. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.దీంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు.. భట్టి నివాసానికి చేరుకుని అక్కడ ఉన్న సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించారు. సీసీ టీవీ ఫుటేజీల్లో చోరీకి సంబంధించిన వీడియోలు రికార్డవగా.. ఆ దృశ్యాల్లో ఉన్న దుండగులు.. బిహార్‌కు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# సీఎం సహాయనిధికి రిలయన్స్ భారీ విరాళం

**మొదటిపేజీ తరువాయి**

కట్టుబట్టలతోనే మిగిలారు. ఇలాంటి వారికి పలువురు దాతలు అండగా నిలబడి.. తమకు తోచినంత సహాయం చేస్తున్నారు. వరదల్లో నష్టపోయిన ప్రజలకు రంగాలకు అతీతంగా పలువురు ప్రముఖులు, రాజకీయ నేతలు, వ్యాపారులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యాసంస్థలు విరాళాలు అందిస్తున్నాయి.వరద బాధితులకు అండగా సీఎం సహాయనిధికి విరాళాల రూపంలో అందజేస్తున్నారు. తెలంగాణలో వరద బాధితుల కోసం విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా, బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళం అందజేసింది. సీఎం సహాయనిధికి రూ.20 కోట్లను ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన జూబ్లీహిల్స్ నివాసంలో నీతా అంబానీ తరపున చెక్‌ను రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు అందించారు.

# పోస్టర్లు, బ్యానర్లు బ్యాన్

**మొదటిపేజీ తరువాయి**

అంతరాయం, పొరపాటున అవి మీద పడితే పెద్ద ప్రమాదం తప్పదు. అయితే ఎక్కడికక్కడ స్థానిక నేతలు తమ పలుకుబడితో వీటిని ప్రభుత్వ సిబ్బంది తొలగించకుండా చూస్తుంటారు. రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, అందులోనూ అధికారంలో ఉన్న నేతల ఫ్లెక్సీలను తొలగించడానికి ఏ అధికారి కూడా ఉత్సాహం చూపించరు. ఇటీవల రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పోటాపోటీగా నగరంలో ఫ్లెక్సీలు కట్టారు. ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా జీహెచ్ఎంసీ కఠిన నిర్ణయం తీసుకోవడం విశేషం.

**సంచలన నిర్ణయం**

పోస్టర్లు, బ్యానర్లపై నిషేధం అంటే అది సంచలన నిర్ణయమేనని చెప్పుకోవాలి. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో పబ్లిసిటీ పెరిగినా నగరంలో పలు చోట్ల ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టడం అలవాటుగా మారింది. ఏ చిన్న కార్యక్రమం అయినా ముందు బ్యానర్ పడాల్సిందే. కార్పొరేటర్లకు సంబంధించి చాలా చోట్ల బ్యానర్లు కనపడుతుంటాయి. వీటన్నిటినీ తీసేయడం అంటే క్షేత్రస్థాయి సిబ్బందికి కత్తిమీద సామేనని చెప్పాలి. మరి జీహెచ్ఎంసీ ఆదేశాలు కాబట్టి అధికార పార్టీ నేతలు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# బడి పిల్లలకు చారిత్రక ప్రదేశాల సందర్శన ఫ్రీ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా పర్యాటక, చారిత్రక ప్రదేశాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన తెలంగాణ దర్శిని కార్యక్రమానికి సంబంధించి జీవోను జారీ చేసినట్టు సీఎం తెలిపారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని సీఎం కోరారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళ్తామన్నారు. మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, మూసీ పరివాహకంలోని చారిత్రక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దనున్నట్టు సీఎం తెలిపారు.

# నా మతం మానవత్వం

**మొదటిపేజీ తరువాయి**

చేరుకుని, వారు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని సమాచారం. కావున అనుమతి లేనిపై తెలిపిన కార్యక్రమంలో పాల్గొనడం, చట్టరీత్యా వ్యతిరేకమని తెలియజేస్తున్న నోటీస్'. అంటే, జగన్ అనే వ్యకి మాజీ ముఖ్యమంత్రి. ఆయన తిరుమల తిరుపతి దేవుడిని దర్శించుకునేందుకు వెళ్తుంటే, అందుకు మీకు పర్మిషన్ లేదు. మీరు వెళ్తే అరెస్టు చేస్తామని నోటీసులు ఇస్తున్నారు. ఒక్కసారి ఆలోచనే చేయండి. ఏ ప్రపంచంలో ఉన్నాం. ఇది రాక్షస రాజ్యం కాదా? ఒకవైపున ఏమో, నన్ను వెళ్లనీయకుండా, వైయస్సార్‌సీపీ శ్రేణులు వెళ్లకుండా నోటీసులు ఇస్తున్నారు. మరోవైపున టీవీల్లో చూస్తే ఆశ్చర్యకరమైన విషయాలు. చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి బీజేపీ శ్రేణులను రప్పిస్తున్నారు. ఇది పార్టీ నాయకత్వానికి తెలుసో? లేదో? వేల మంది పోలీసులను మోహరించారు. ఎందుకంతగా టాపిక్ డైవర్ట్ చేయడం కోసం ప్రయత్నిస్తున్నారు? టాపిక్ డైవర్షన్ కోసం ఎందుకు ఆరాటపడుతున్నారు?.

**చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్**

తిరుపతి లడ్డూ విషయంలో చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలు అని ఒక్కొక్కటిగా రుజువు అవుతూ కనిపిస్తున్నాయి. ఆ కనిపించే నేపథ్యంలో, 100 రోజుల పాలన మీద డైవర్ట్ చేస్తూ, లడ్డూల టాపిక్ తీసుకొచ్చారు. అడ్డగోలుగా తప్పు చేసి, గుడి పవిత్రత దెబ్బతీస్తూ అడ్డంగా దొరికిపోయే సరికి, లడ్డూల టాపిక్‌ను డైవర్ట్ చేసేందుకు కొత్తగా డిక్లరేషన్ టాపిక్ తీసుకొచ్చి రాజకీయం చేస్తున్నారు. ఒకసారి వాటికి సంబంధించిన అన్ని విషయాలు చెబుతాను. చంద్రబాబు అనే వ్యక్తి ఏ రకంగా అబద్ధాలు చెప్పి, రెక్కలు కట్టాడనేది ఆధారాలతో చూపిస్తా. దీన్ని రాష్ట్ర ప్రజలే కాదు, దేశ ప్రజలంతా చూడమని విజ్ఞప్తి చేస్తున్నాను.

# హైడ్రా పేరుతో ప్రభుత్వం హైడ్రామా

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

హైడ్రాపై బీజేపీ నేతలు ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం హైడ్రామా చేస్తుందని అన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా లక్షల కోట్లు పెట్టి మూసీ నది సుందరీకరణ చేస్తానంటూ, స్థానికుల గూడు చెదరగొట్టే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుందని ఆయన మండిపడ్డారు. సికింద్రాబాద్లోని అల్వాల్ జొన్నల బండ సమీపంలో నివసిస్తున్న స్థానికులకు రెవెన్యూ అధికారులు నోటీసులు ఇవ్వడంతో భయభ్రాంతులకు గురవుతున్న స్థానికులకు ఎంపీ ఈటల రాజేందర్ ధైర్యం చెప్పడానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నోటీసులు వచ్చినంత మాత్రాన భయపడాల్సిన పనిలేదని, బీజేపీ పేదల పక్షాన అండగా ఉంటుందని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పనితీరు తెలుసుకోవడానికి ఆరేళ్ల సమయం పడితే రేవంత్ రెడ్డి పాలన తెలుసుకోవడానికి కేవలం ఆరు నెలల్లోనే తెలిసిపోయిందన్నారు. ఏడు దశాబ్దాలుగా వడ్డెర వర్గానికి చెందిన వారు ఇక్కడే నివాసం ఉంటున్నారు. ఇప్పుడేమో అక్రమ కట్టడాలు అంటూ నోటీసులు ఇస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి నోటీసులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని బీజేపీ అండగా ఉందన్నారు. శని, ఆదివారాలు సెలవు రోజుల్లో నిజాం సర్కార్ కంటే దుర్మార్గంగా కూల్చివేతలు నిర్వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పుడే మూసీ సుందరీకరణ ఆలోచన ఎందుకు వచ్చిందని పలువురు చర్చించుకుంటున్నారని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. గతంలో పలుమార్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ మూసీ సుందరీకరణపై ఎప్పుడు ఆ ప్రభుత్వాలకు రాని ఆలోచన ప్రస్తుతం ఉన్న ప్రభుత్వానికి ఎందుకు వచ్చిందని స్థానికులు ప్రశ్నిస్తున్నారని వెల్లడించారు. నిర్మాణాలు కూల్చివేసే ముందు స్థానికులు ఎక్కడికి వెళ్లాలో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి :** ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన తొలి, మలి దశ పోరాటాల్లో కీలక పాత్ర పోషించడంతో పాటు తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు. పటాన్ చెరు పద్మ శాలి సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి తరానికి కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్రను తెలియజేయాలన్న లక్ష్యంతో పటాన్ చెరు బస్టాండ్ ఆవరణలో విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అతి త్వరలో విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, శీనయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అశోక్, వేముల రమేష్, రఘు రాముల, సునీల్, జగదీష్, శ్రీ రామ్, అశోక్, కృష్ణ, లక్ష్మణ్, కృష్ణ, సదానంద, ప్రసాద్, రాజు స్టీల్, సతీష్, నామ రాజు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య కాలేజీలో ఫుడ్ పాయిజన్

## 100 మంది విద్యార్థులకు అస్వస్థత

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ డివిజన్ కావూరి హిల్స్ శ్రీ చైతన్య కాలేజీ అక్షర కో గర్ల్స్ క్యాంపస్‌లో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. సుమారు 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో వారిని దగ్గరలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఫుడ్ పాయిజన్ అయినట్లు వెల్లడి కావడంతో ఎవరికీ తెలియకుండా ట్రీట్మెంట్ చేయిస్తున్నారని విద్యార్థి సంఘం నాయకుడు నవీన్ యాదవ్ ఆరోపించారు. కనీసం తల్లిదండ్రులకు కూడా సమాచారం ఇవ్వలేదని, కాలేజీ నిర్వాహకులు వారి ఫోన్‌లు కూడా లిఫ్ట్ చేయడం లేదని మండిపడ్డారు. విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని లేదంటే కాలేజీని ముట్టడిస్తామని హెచ్చరించారు. చైతన్య కాలేజీలో ఇలాంటి ఘటనలు షరామామూలుగా మారాయని, ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచూ తనిఖీలు చేయాలని అన్నారు. అయితే కాలేజీ యాజమాన్యం మాత్రం ఎవరికి ఫుడ్ పాయిజన్ కాలేదని, వైరల్ ఫీవర్ వచ్చిందని చెబుతున్నారు. వర్షాల నేపథ్యంలో పిల్లలకు వాంతులు, విరేచనాలు అయ్యాయని చెబుతున్నారు



# కుక్కల బెడదని నివారించండి సారూ

**ఎంపీడీవోకు వినతి**

**చింతపల్లి, విశాల భారతి :** చింతపల్లి మండల కేంద్రంలో కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని వాటిని నివారించాలని కోరుతూ శుక్రవారం ఎంపీడీవోకు గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో విపరీతంగా కుక్కలు వీధుల వెంట తచ్చాడుతూ గత మూడు రోజుల క్రితం గ్రామంలోని రెండు సంవత్సరాల చిన్నారిపై కుక్కలు దాడి చేయడంతో ఆ చిన్నారికి 18 కుట్లు వేయించినట్లు గ్రామస్తులు ఎంపీడీవోకు వివరించారు. గ్రామంలో ఇప్పటివరకు ఎంతో మంది చిన్నారులు కుక్కల దాడిలో గాయపడ్డారని చిన్నారులు ఇంటి నుండి బయటకు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చామని ఆయన అప్పటికిని చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తపరిచారు. అదే రాత్రి సమయంలో వృద్ధులు సైతం బయటకు వెళ్లలేని పరిస్థితి దాపురించిందని అని ఎంపీడీవో వివరించారు. అధికారులు వెంటనే ఈ సమస్యను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు. వినతి పత్రం అందించిన వారిలో బిజెపి నాయకులు వెన్నంశేఖర్,మోర వెంకటరమణ, కంచుకట్ల సాయి ప్రసాద్ సాయికుమార్, ప్రవీణ్, లక్ష్మణ్, శివ, తదితరులు ఉన్నారు.

# ఆవిష్కార్ స్కూల్ కి అరుదైన గుర్తింపు




**కూకట్ పల్లి,విశాలభారతి:** నాణ్యమైన విద్యా బోధనలు అందిస్తున్న నిజాంపేట ఆవిష్కార్ పాఠశాలకు అరుదైన గుర్తింపు దక్కింది. శుక్రవారం హైదరాబాద్ లో ది ట్రైడెంట్ ఈవెంట్ లో జరిగిన ప్రతిష్టాత్మక ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణా విద్యావేత్తల సదస్సులో హైదర్ నగర్ నిజాంపేట్ X రోడ్ లోని ఆవిష్కార్ బిఎంఎస్ 'ది డైనమిక్ స్కూల్స్'లో విద్యా నైపుణ్యం వినూత్న బోధన పట్ల ఎడ్యుకేషన్ న్యూస్ నెట్ వర్క్ 'ఈఎన్ఎన్'ఎడ్యుకేషన్ టుడే ఈ అవార్డు ఆవిష్కారు విద్య సంస్థకు దక్కింది.ఈ సంధర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ విద్యావిధానం నిబద్ధతకు ఈ అవార్డు అందుకున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.విద్యానైపుణ్యం వినూత్న బోధన ను గొప్పగా చేస్తూ మొత్తం సిబ్బందియొక్క అంకితభావాన్ని ప్రతిబింబిచేలా,ఈ విజయాన్ని సాధ్యం చేసినందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- శ్రీ చైతన్య హై స్కూల్ లో ఆత్మీయ సమ్మేళనం
- విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులకు ఘన సన్మానం




**పటాన్ చెరు,విశాలభారతి:** పటాన్ చెరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 198485 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను కార్యక్రమానికి ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. రామ్ రెడ్డి, రాజ మల్లయ్య, జంగారెడ్డి, సదాశివరావు, నరసింహులు, కృష్ణయ్య, యాదవ చారి, ఇనాయిత్ అలి, కమలమ్మ, పున్నారావు, లక్ష్మా గౌడ్, తదితర ఉపాధ్యాయులు ఈ ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించి, తాము చదువుకున్న పాఠశాల తీపి కబుర్లు, తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ వద్ద క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించిన నేడు ప్రభుత్వ, ప్రైవేటు, వ్యాపార రంగాలలో స్థిరపడిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించి, ఆశీర్వదించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమ నిర్వహణకు శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల సీబీఎస్ఈ, స్టేట్ పాఠశాలల నిర్వహకులు నరసింహ, కుటుంబ సభ్యులు బాధ్యతలు నిర్వహించారు. నాటి తోటి విద్యార్థులు, గురువులు ఒకే వేదికపై కలిసి ఆప్యాయత చాటుకోవడం తమకు ఎంతగానో సంతోషాన్ని ఇచ్చిందని శ్రీ చైతన్య హై స్కూల్ నిర్వహకులు నరసింహ తెలిపారు.

# హైడ్రా పట్ల ఎలాంటి భయాందోళనలు అవసరం లేదు

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్**



**సూర్యాపేట, విశాల భారతి :** తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజల ఇబ్బందులు తొలగిస్తుంది తప్ప కొత్త ఇబ్బందులు తీసుకురాదని, హైడ్రా పట్ల ప్రజలు ధైర్యంగా ఉండాలని, వదంతులు నమ్మవద్దని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో ఉన్న భూములను కాపాడి చెరువు విస్తీర్ణాన్ని పెంచేందుకు తీసుకువచ్చిన హైడ్రా బడా బాబులు, అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుందన్నారు. హైదరాబాద్ తో పాటు ఇతర ప్రాంతాల్లో కూల్చి వేసిన భవనాలు, అక్రమ కట్టడాలు అన్ని ఎఫ్టిఎల్, బఫర్ జోన్ల పరిధిలో ఉన్నవే అన్నారు. చెరువు భూములను ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్న అక్రమార్కులు భయపడాలి తప్ప సామాన్య ప్రజలకు హైడ్రా ఏలాంటి హాని తలపెట్టదన్నారు. కొందరు అక్రమార్కులు ప్రజలతో చేరి లేనిపోనివి చెప్పి వారిని ఆందోళనకు గురి చేస్తున్నారని ప్రజలు వదంతులు నమ్మవద్దన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు అప్పులు చేసి బ్యాంకు రుణాలు తీసుకొని ప్లాట్లు కొనుగోలు చేసి కట్టుకున్న విషయం ప్రభుత్వానికి తెలుసని ప్రభుత్వం వారిని రోడ్డున పడేసే ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లో చేయదని అన్నారు.



# సూర్య నాయక్ కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే బాలునాయక్

**చింతపల్లి, విశాల భారతి :** చింతపల్లి మండల పరిధిలోని పాలెం తండా గ్రామానికి చెందిన నేనావత్ సూర్య నాయక్ గత సంవత్సరం గుండెపోటుతో మృతి చెందాడు. పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి తాను అండగా ఉంటానని ఇచ్చిన హామీ ప్రకారం వారి కుటుంబ సభ్యులకు మూడెకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం పట్టా పత్రాన్ని ఆ కుటుంబంలో మృతుడి కుమారునికి ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా నియామక పత్రాన్ని దేవరకొండ ఆర్డిఓ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీరాములు, దేవరకొండ డి.ఎస్.పి గిరిబాబు, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఎండి సిరాజ్ ఖాన్, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కంటికి కనిపించకుండా అక్రమ నిర్మాణం

**బాల్కొండ, విశాల భారతి:** కంటికి కనిపించకుండా అక్రమ నిర్మాణం భీమ్‌గల్ మున్సిపల్ కార్యాలయం వెనకాలే జరుగుతుందని ప్రజలు అంటున్నారు. ఇంత జరుగుతున్న పట్టించుకునే వారు కరువయ్యారని ఆరోపిస్తున్నారు. పట్టణ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ కార్యాలయం వెనుక గుట్టను ఆనుకుని కాలి స్థలం ఉండేది. గతంలో ఈ స్థలంలో మార్కెట్ నిర్వహించారు.అప్పుడు కొంత మంది కూరగాయల వ్యాపారులు ఈ స్థలంలో తాత్కాలిక షెడ్‌లను ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేశారు. కొత్తగా మార్కెట్ నిర్మించి వ్యాపారులకు గదులు కేటాయిస్తామని తెలిపారు. దాంతో మార్కెట్ అక్కడి నుండి తరలించారు. తీరా మార్కెట్ పూర్తి కాక పోవడంతో వ్యాపారులు ఎవరికి అనుకూలంగా ఉంటే అక్కడే వ్యాపారం చేసుకుంటున్నారు. దాంతో గతంలో తాత్కాలిక షెడ్ లు ఉన్న స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారు. బయటకు తాత్కాలిక షెడ్ కనిపించే విధంగా ఉంచి లోపల మాత్రం నిర్మాణం చేస్తున్నారు. విలువైన స్థలం కబ్జా అవుతున్నా పట్టించుకొక పోవడం పై ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి.

# సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న నగర మేయర్ అజయ్ యాదవ్

**30 కోట్ల 55 లక్షల పనులకు ఏకగ్రీవ తీర్మానం.**



**బోడుప్పల్ ,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో సాధారణ సర్వసభ్య సమావేశం నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో 30 కోట్ల 55 లక్షల అభివృద్ధి పనులకు ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు,కో ఆప్షన్స్ సభ్యులు,అధికారులు పాల్గొన్నారు.



# నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం

**దేవరుప్పుల, విశాల భారతి :** పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వరెడ్డిని దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోనగిరి నరసింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోడిశాల వేణు, మెండగుజ్జుల కుటుంబారావు తదితరులు హైదరాబాదులోని వారి నివాసంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలోని ఉర చెరువు నుండి డబుల్ బెడ్ రూమ్ వరకు విద్యుత్ స్తంభాలు కేబుల్ సంబంధిత మెటీరియల్ సంబంధించి నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే యశస్వరెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి తక్షణమే పనులు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే యశస్వరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# శక్తి డెయిరీ పాల ఉత్పత్తులను సద్వినియోగం చేసుకోవాలి

**హన్మకొండ, విశాల భారతి:** శక్తి డెయిరీ పాల ఉత్పత్తులను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య తెలిపారు. శక్తి మిల్క్ పార్లర్ ను వరంగల్ ఎంపీ కడియం కావ్య చేతుల మీదుగా హనుమకొండ పట్టణ కేంద్రంలోని ఆదర్శనగర్ లో శక్తి మిల్క్ పార్లర్ ను ప్రారంభించారు. అనంతరం శక్తి డెయిరి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో శక్తి డెయిరీ పాల ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నమ్మకానికి నాణ్యతకు మారుపేరుగా శక్తి డెయిరీ పాల ఉత్పత్తులు నిలుస్తున్నాయని, వినియోగదారులకు నాణ్యమైన పాల ఉత్పత్తులను విక్రయించడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని శక్తి డెయిరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పుల్లూరి సాగర్ రావు తెలిపారు. శక్తి మిల్క్ పార్లర్ ను శక్తి డెయిరీ వరంగల్ ఎంపీ కడియం కావ్య చేతుల మీదుగా హనంకొండ్ పట్టణ కేంద్రంలో శక్తి మిల్క్ పార్లోర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. శక్తి డెయిరీ అన్ని రకాల పాలు, పెరుగు, నెయ్యి, పన్నీరు, దుద్ పేడ, మిల్క్ కేక్,లస్సీ, బటర్ మిల్క్, బాదం మిల్క్, బాసుంది, కోవా ఉత్పత్తులు స్వచమైన, నాణ్యత ప్రమాణాలతో తయారు చేయబడి వినియోగదారులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లర్స్ మేనేజర్ డీ.జాన్సన్, మార్కెటింగ్ టీం, పార్లర్ నిర్వహకులు బాబు రావు, శక్తి డైయిరీ మేనేజ్మెంట్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# నిర్మల ప్రాథమిక పాఠశాలలో పోషణ మాసం సెలబ్రేషన్స్

**దేవరుప్పుల, విశాల భారతి :** దేవరుప్పుల మండలం నిర్మాల గ్రామం ప్రాథమిక పాఠశాలలో పోషణ మాసం సెలబ్రేషన్స్ సందర్భంగా పిల్లలు యూనిఫామ్ తో ఆనందంగా కనిపించారు. ఈ సెలబ్రేషన్స్ కార్యక్రమం ఐసిడిసి సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నపిల్లల నుండే పల్లీలు, నువ్వులు, బెల్లం,ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు,అన్ని పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి, గర్భిణీలు ప్రతిరోజూ మంచి విటమిన్స్ ఉన్న ఆహారం తీసుకోవాలి, బిడ్డ పుట్టగానే తల్లిపాలు పట్టాలి, ఆరు నెలల వరకు తల్లిపాలు ఇచ్చి ఏడవ నెల నుండి అదనపు ఆహారం ఇవ్వాలి, అలాగే అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం రోజుకు 100 గ్రాముల చొప్పున ఇవ్వాలి, గర్భిణీ స్త్రీలు రోజువారి ఆహారంలో తప్పనిసరిగా పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, తీసుకోవాలి, బరువు తక్కువ పిల్లలకు ప్రత్యేక శ్రద్ధతో మొదట గరిట జారుడుగా, తరువాత కొంచెం పేస్టులాగా వన్ ఇయర్ వచ్చిన పిల్లలకు పెద్దలు తీసుకోవాలని అన్ని ఆహార పదార్థాలు ఇవ్వాలి అని తెలియజేయడం జరిగింది. చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఎదగాలి అంటే అందుబాటులో ఉండే ఆహార పదార్థాలలో 24 రకాల ఆహార పదార్థాలు చేసి పెట్టాలని బాలింతలకు, తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ భాగ్యరాజు, పాఠశాల హెడ్మాస్టర్, ఏఎన్ఎం కవిత, పిల్లలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థలు స్కాలర్షిప్ టెస్టులంటు మోసం చేస్తున్నాయి

- ఏఐఎస్ ఏ తెలంగాణ రాష్ట్ర నాయకుడు అల్లి సాగర్



**బెల్లంపల్లి, విశాల భారతి** చైతన్య, నారాయణ విద్యా సంస్థలు విద్యార్థులకు మోసం చేస్తున్నాయని ఏ ఐ ఎస్ ఏ తెలంగాణ రాష్ట్ర నాయకుడు అల్లి సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కూడా స్కోర్, టాలెంట్ స్కాలర్షిప్స్లంటు వేల సంఖ్యలో విద్యార్థులతో రిజిస్ట్రేషన్లు ఫీజుల రూపంలో లక్షలాది రూపాయలు, విద్యార్థులను మోసం చేస్తూ వారి వద్ద నుండి ఎంట్రన్స్ ల కోసం అంటూ దీనిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇస్తామంటూ, విద్యార్థులను వారి తల్లిదండ్రులకు ఆశ చూపి మోసం చేస్తున్నాయి. కానీ ఇప్పటివరకు ఎంతమంది విద్యార్థులకు ఈ టెస్టుల ద్వారా స్కాలర్షిప్ ఇవ్వడం జరిగిందో ఒక స్పష్టమైనటువంటి వివరాలు అటు విద్యాశాఖ దగ్గర గాని, ఇటు పాఠశాల కళాశాల మేనేజ్మెంట్ల దగ్గర గాని, ఎక్కడ కూడా ఉండవు అని తెలిపారు. ఎంతమంది విద్యార్థులు అప్లై చేసుకున్నారు వారి వద్ద నుంచి ఎంత రిజిస్ట్రేషన్ ఫీజులు వసూలు చేశారన్నటువంటి వివరాలు కూడా ఆయా విద్యాశాఖ అధికారుల దగ్గర కానీ, ఆయా యాజమాన్ పాఠశాల, కళాశాల యాజమాన్యం దగ్గర కూడా లేదు అని ఇలా విద్యార్థులను రూ 100 కోట్లు రూ.1000 కోట్లు స్కాలర్షిప్ లంటూ విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులను రకరకాల పేర్లు పెట్టి వారిని ఆశ చూపించి దాని ఆసరాగా చేసుకుని వారి డేటాను, సేకరించి ప్రతిభ చూపిన విద్యార్థులను తమ విద్యాసంస్థలలో అడ్మిషన్లు తీసుకొని ఎంతో కొంత ఫీజు రాయితీ ఇచ్చి విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నా చైతన్య, నారాయణ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా 100 కోట్లు 1000 కోట్లు స్కాలర్షిప్ టెస్టులంటూ వీర నిర్వహిస్తున్న స్కోర్, స్కాలర్షిప్ టెస్ట్ వెంటనే ఆపివేయాలని, లేనటువంటి పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలను విద్యార్థులకు చూపించాలి

**వనపర్తి, విశాల భారతి::** వనపర్తి జిల్లాలోని విశేషమైన, పర్యాటక ప్రాంతాల గురించి ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పర్యాటక అధికారి ఆధ్వర్యంలో వనపర్తి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పర్యాటక దినోత్సవం ప్రాధాన్యత పై విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు అదనపు కలక్టర్ ప్రశంసా పత్రంతో పాటు బహుమతులు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో శ్రీరంగాపూర్, పామాపురం, చంద్రగడ్, పానగల్ కోట, ఖిల్లా ఘనపూర్ కోటలు ఉన్నాయని, అప్పుడప్పుడు వాటిని సందర్శించి ఆహ్లాదం, ఆరోగ్యాన్ని పొందవచ్చు అన్నారు. సోషల్ మీడియా ద్వారా, స్నేహితులకు చెప్పడం ద్వారా ఒక ప్రాంతం ప్రాచుర్యం పొందుతుందన్నారు. జిల్లా టూరిజం, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారం, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, కస్తూరిబా విద్యాలయ ఎస్. ఒ లోహిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి, విశాల భారతి::** జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులు అందరూ జీవన జ్యోతి, సురక్ష యోజన భీమా పాలసీలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. స్వచ్చత హి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 162 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, భీమా చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పారిశుధ్య కార్మికులు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి రిపోర్టులు వచ్చాక అవసరమైన వైద్య సేవలు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు అందరూ వైద్యపరీక్షలు చేయించుకొని భీమా పాలసీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంవత్సరానికి కేవలం 350 రూపాయలు కట్టడం వల్ల కార్మికునికి ఒక భీమా భరోసా కల్పించినట్లు అవుతుందన్నారు. ఏదైనా అకస్మాత్తుగా ప్రమాదం జరిగితే కార్మికుని కుటుంబం భీమా వల్ల లబ్ధి పొందవచ్చు అన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు అందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య విషయమై వ్యక్తిగత పుస్తకం ఇవ్వడం జరుగుతుందని, తద్వారా కార్మికునికి ఎప్పుడు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా సులువుగా వైద్యం చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ పి. మహేష్ మాట్లాడుతూ.. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే వనపర్తి జిల్లా ఆరోగ్యంగా పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. అందుకే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య నిమిత్తం ప్రతి నెల హెల్త్ క్యాంపు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ వి.కృష్ణ, కౌన్సిలర్లు, పారిశుధ్య కార్మికులు, లీడ్ బ్యాంక్ సిబ్బంది, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.




# కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట స్ఫూర్తి మరువలేనిది

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:** పద్మశాలి ముద్దుబిడ్డ, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట స్ఫూర్తి మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో మండల పద్మశాలి సంఘం, బాపూజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక విశ్రాంతి భవనం ఎదురుగా ఉన్న బాపూజీ విగ్రహానికి ఝాన్సీ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రాంచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, విగ్రహ కమిటీ కన్వీనర్ గద్దం ఈశ్వర్, మండల అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు, పోపా జిల్లా అధ్యక్షులు బుదారపు శ్రీనివాస్ లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఝాన్సీ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల ఉద్యమాలను చవిచూసిన మహనీయుడని, తెలంగాణ విమోచన కోసం నిజాం నిరంకుశ తత్వానికి వ్యతిరేకంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని పోరాడిన మహనీయుడని, బహుజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము, నర్కుటి గజానంద్, ఎన్నమనేని శ్రీనివాస్, కర్నె నాగరాజు, ధరావత్ జైసింగ్, దళితరత్న గుండాల నర్సయ్య, పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి కందగట్ల సోమశేఖర్, జిల్లా నాయకులు కూరపాటి సోమయ్య, చిట్యాల శంకర్, కూరపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో కొండ లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిది

- ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు హన్మండ్ల భాస్కర్



**సైదాపూర్, విశాల భారతి** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిదని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు హన్మండ్ల భాస్కర్ అన్నారు. మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం హన్మాండ్ల భాస్కర్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశ సేవకు అంకితమైన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. 1969లో తెలంగాణ తొలిదశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి మంత్రి పదవిని కూడా త్యజించిన త్యాగశీలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బైరి సుధాకర్, గూడూరి రవీందర్ రెడ్డి, రొడ్డ సుజాత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# నిరంకుశ నిజాం వ్యతిరేకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**ఆమనగల్లు విశాలభారతి:** తొలి, మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. తొలి దశ, మలిదశ తెలంగాణ ఉద్యమంలో బాపూజీ సేవలు మరువ లేనివని, నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాటాలలో ముందుండి నడిపించిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పలువురు బీఆర్ఎస్ నేతలు అన్నారు. తెలంగాణ విమోచనం కొరకు నిజాం సర్కారును వ్యతిరేకించి ఎన్నో అవమానాలు, ఇబ్బందులు పడ్డ నేత కొండ లక్ష్మణ్ బాపూజీ అని అదేవిధంగా బాపూజీ ఆశయాలను నెరవేర్చుటలో యువకులు, మేధావులు ముందుకు రావాలని పలువురు నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, రైతు డైరెక్టర్ నరసింహ, మాజీ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, మూడ అశోక్ నాయకులు సిద్ధిగారి చెన్నయ్య, బ్రహ్మచారి, మూడ వెంకయ్య, పాండు నేత, శేఖర్ నేత, అశోక్ రెడ్డి, భూపాల్, గూడెపు మహేష్, వెంకటేష్, మహేష్ సురేష్, కృష్ణ పాల్గొన్నారు.



# వీఆర్ఏల వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వాలి

**తొర్రూరు, విశాలభారతి:** 61 ఏళ్లు పైబడిన వీఆర్ఏల వారసులకు త్వరితగతిన నియామకాలు చెయ్యాలని కోరుతూ శుక్రవారం తొర్రూరు తహసిల్దార్ శ్రీనివాస్ కు వీఆర్ఏల వారసులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలను రెగ్యులర్ చేస్తూ కారుణ్య వారసత్వ నియమాకాల కోసం మంది 61 ఏళ్లు పైబడిన వారి వారసులకు ఉద్యోగాల నియామకాల కోసం జీవో జారీ చేసింది కానీ నియామక ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో వారి యొక్క పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఆయన వ్యక్తం చేశారు, జీవో వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 61 సంవత్సరాలు పైబడిన విఆర్ఏలు 265 మంది, అలాగే వారి వారసులు 25 మంది మరణించారని తెలిపారు, గత 14 నెలలుగా 20555 మంది వీఆర్ఏలు చేయవలసిన విధులను కేవలం 3797 మంది మాత్రమే నిర్వహిస్తున్నారన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించి వారి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ కుమార్ ఈ ప్రశాంత్, యాకన్న, మురళి, మాసమ్, మల్లయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు

**కరకగూడెం, విశాలభారతి:** మండల పరిధిలోని కొమరంవారి గుంపు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పని చేసి బదిలీపై వేరే పాఠశాకు వేళ్ళుతున్న ఉపాధ్యాయులు మోతీలాల్, రజిత లను అంగన్వాడీ టిచ్చర్, ఆయా, గ్రామస్తులు, యువత ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం అ పాఠశాలకు నూతన వచ్చిన ఉపాధ్యాయులు ఇర్ప.క్రిష్ణయ్య ను సన్మన గ్రహీతలు సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో బదిలీలు అనేటి సహజంగా జరుతునే ఉంటాయి కానీ ఇంత మంచి వాతావరణం, మారుమూల పల్లెలలో ఉన్నా పాఠశాలను వదలి వెళ్ళుతున్నందుకు ఒక్క పక్క భాద ఉన్న వెళ్ళక తప్పదని అన్నారు. అలాగే బధిలీపై వేళ్ళుతున్నా మాకు గ్రామస్తులు, యువత సిష్యులు, విద్యార్థులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతూ ఈ గ్రామాన్ని మా సోంత గ్రామంగా బావించుకోని గ్రామంలోని ఎ సమస్య వచ్చిన తమ వంతు సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ మల్లు రవికి ఘన సత్కారం



**ఆమనగల్లు విశాలభారతి :** పార్లమెంట్ పరిశ్రమల శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి నియామకం పట్ల మాజీ సర్పంచ్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాదులోని ఎంపీ నివాసంలో శుక్రవారం నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవిని గుర్రం కేశవులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# పిడిఎస్యు 50 వసంతాల లోగో పోస్టర్ ఆవిష్కరణ

- పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్

**మహబూబాబాద్, విశాల భారతి:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు 50 వసంతాల పోస్టర్లను మహబూబాబాద్ జిల్లా ముత్యాలమ్మ గూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ మాట్లాడుతూ 1974 ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో పురుడు పోసుకొని పుట్టిన పిడిఎస్యు నేటితో 50 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ 50 ఏళ్లలో విద్యారంగ సమస్యలపై విద్యార్థుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది అమరులయ్యారు కామ్రేడ్ జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, చేరాలు, రంగవల్లి లాంటి ఎంతోమంది విద్యార్థులు అమరులయ్యారని అన్నారు. ఈ అమరవీరుల స్ఫూర్తితో నేటి విద్యార్థులు యువకులు, విద్యారంగ సమస్యల పట్ల విద్యార్థుల సమస్యల పట్ల పోరాడాలని అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు శాస్త్రీయ విద్యాసాధన కోసం దోపిడీ లేని సమాజం కోసం సమ సమాజ స్థాపన కోసం పోరాడుతుందన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 ఏళ్లు సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా వ్యాప్తంగా సభలు సమావేశాలు సదస్సులు నిర్ణయించి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళ్యాణి, ప్రవళిక, మంజుల, హేమ దేవి, సంధ్య, స్వప్న, పూజిత, జ్యోతి, అరుణ, స్నేహిత, కృష్ణవేణి, రమా, సాత్విక, పాల్గొన్నారు.



# వాహన తనిఖీల్లో గంజాయి పట్టివేత

**మరిపెడ, విశాలభారతి:** మండలంలోని గాలి వారి గూడెం స్టేజ్ ఏఎన్ఆర్ గార్డెన్ సమీపంలో విశ్వనియ సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా క్విడ్ రెనాల్ట్ కార్ నెంబర్ టిఎస్ 07 హెచ్ క్యూ 3910 లో రవాణా చేస్తుండగా, భారీగా గంజాయి పట్టుకోన్నారు. నిందితుడి వివరాలు సోడి నాగేశ్వరరావు 40 సంవత్సరాలు, ఎస్టి ,కోయ ,రెవెన్యూ డిపార్ట్మెంట్ ఉద్యోగి ,ఆర్ వో అసిర్ గూడెం, కుంట మండలం ,కుసుమ జిల్లా , చత్తీస్ ఘడ్ రాష్ట్రం ,నుంచి హైదరాబాదు కు తరలిస్తున్నాడు. అట్టి తనిఖీల్లో 61 ప్యాకెట్లు వాటి బరువు 127 కిలోలు భద్రాచలం సమీపంలోని సీలేరు వద్ద ,మూడు లక్షల 80 ఒక్క వెయ్యి , రూపాయలకు కొనుగోలు చేసిండు. ఎండు గంజాయి మార్కెట్ విలువ 31,75,000 గా ఉంటుందని, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రాంనాద్ కేకన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సిఐ రాజకుమార్, ఎస్సైలు ,సతీష్, సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# 15 లీటర్ల సారా స్వాధీనం

**పాలకీడు, విశాలభారతి:** మట్టంపల్లి మండలం కొత్త తండాకి చెందిన బాణోతు లక్య, బానోతు శైలజ అనే వ్యక్తులు తమ ద్విచక్ర వాహనం పై సుమారు 7 లీటర్ల సారా తరలిస్తూ ఉండగా సారాతో పాటు వాహనంను పాలకీడు మండలం మీగడం పాడు వద్ద సీజ్ చేయడమైనది. నిందితుని పై కేసు నమోదు చెయడమైనది. పాలకవీడు మండలం కల్మెట్ తండా కి చెందిన రూపవత్ బద్య అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం పై సుమారు 8 లీటర్ల సారా తరలిస్తూ ఉండగా గా సారా తో పాటు వాహనం హీరో గ్లామర్ ను కల్మెట్ తండ శివార్లలో సీజ్ చేయడమైనది. నిందితుని పై కేసు నమోదు చెయడమైనది. ఈ దాడుల్లో ఎస్ ఐ వెన్నెల, జిన్నా నాగార్జున రేడ్డి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సిబ్బంది నాగయ్య, నాగరాజు, రవి కుమార్, బాలు పాల్గొన్నారు.

# రేషన్ దొంగలపై పి.డి యాక్ట్ ఖాయం

- మాచన రఘునందన్

**ఆమనగల్లు విశాలభారతి:** రేషన్ బియ్యం కేసుల్లో పట్టుబడ్డ వారిపై పి డి యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి జైలు కు పంపడం ఖాయమని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డి టి మాచన రఘునందన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు అదే పనిగా రేషన్ బియ్యం దందా చేస్తున్నట్టు సమాచారం ఉందన్నారు. రెండు,మూడు మార్లు పట్టుబడ్డ వారిపై పి డి యాక్ట్ ప్రకారం కేసు నమోదు కావడం తథ్యం అని రఘునందన్ స్పష్టం చేశారు. యాచారం,అమన్ గల్,తదితర పోలిస్ స్టేషన్ ల పరిధుల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసులు నమోదు అవుతున్నాయని రఘునందన్ అన్నారు. ఆయా కేసుల్లో పట్టుబడ్డ వారిపై కేసులు నమోదు చేయడమే కాక వారి డ్రైవింగ్ లైసెన్సు, రద్దు కు కూడా రవాణా శాఖ కు సిఫారసు చేయనున్నట్టు రఘునందన్ స్పష్టం చేశారు



# ఘనంగా పోషణ మాసోత్సవాలు

- గర్భిణీ మహిళలు తప్పనిసరిగా ఫౌష్టికహారం తీసుకోవాలి
- నకిరేకల్ ఐసి డిఎస్ ప్రాజెక్ట్ అధికారి అస్రా అంజుమ్

**శాలిగౌరారం, విశాలభారతి:** సంపూర్ణ పౌష్టికాహారం తీసుకుంటే గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని నకిరేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని అస్రా అంజుమ్ అన్నారు. మండల స్థాయి పోషణ్ మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం ఆకారం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరి చేరవని , చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లల ఎదుగుదల శారీరక మానసిక వికాసం కోసం అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. వల్లాల ఆదర్శ పాఠశాలలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ అధికారులు నిర్వహించారు విద్యార్థులకు పోషకహారం ప్రాముఖ్యతను గురించి తెలిపారు పిల్లలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సంధ్యారాణి, మండల వైద్యాధికారిని సూర్య శిల్ప, ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# నీటి గుంతలో పడి యువకుడి మృతి



**ఆమనగల్లు విశాల భారతి::** తలకొండపల్లి మండలం వీరన్నపల్లి గ్రామానికి చెందిన యువకుడు సుప్రీత్ రెడ్డి గురువారం సాయంత్రం తన వ్యవసాయ పొలంలో నీటి గుంతలో పడి మృతి చెందాడు. పశువులకు నీరు అందించేందుకు తీసిన గుంతలో ప్రమాదవశాత్తు ఆయన పడిపోయి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, తలకొండపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, డిసిసి జిల్లా అధ్యక్షులు భగవాన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డేవిడ్, రేణు రెడ్డి, విష్ణు గౌడ్, హరి మోహన్ రెడ్డి, మచ్చేందర్, శంకర్, ప్రశాంత్ రెడ్డి,పవన్, లింగం గౌడ్, వెంకటయ్య , రఘుపతి రెడ్డి లు మృతునికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- **ఎంపీడీవో రామకృష్ణ**



**పినపాక, విశాలభారతి:** మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి దాస్య విముక్తి కల్పించిన నాయకుల్లో బాపూజీ ఒకరు అని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకాలోని వాంకిడి అనే కుగ్రామంలో ఒక నిరు పేద చేనేత కుటుంబంలో బాపూజీ జన్మించారు అని చెప్పారు. భూమికోసం, భుక్తికోసం, నిజాం సంస్థానంలో సుదీర్ఘకాలం కొనసాగిన సంగ్రామంలో జనానికి అండగా నిలిచారు అని అన్నారు. ఆయన ఇచ్చిన 'జై తెలంగాణ' నినాదం ప్రజాబాహుళ్యాన్ని జాగృత పర్చింది. నవాబుల పాలనలో నలిగి పోతున్న ప్రజానీకాన్ని రక్షించాలంటే మీర్ ఉస్మాన్ అలీఖాన్ను అంతమొందించడం ఒక్కటే మార్గమని భావించి షోలాపూర్, బొంబాయి, అహ్మదా బాద్లలో 'పహాడీ' కొండ పేరుతో ప్రచ్ఛన్న కార్యకలాపాలు నిర్వహించి నిజాం రాజుపై బాంబు దాడికి వ్యూహం రచించారు అని చెప్పారు. రెండు దఫాలు మంత్రిగా, డిప్యూటీ స్పీకర్గా సేవలందించారు, ముల్కీ ఉద్యమం నుండి మొన్నటి తెలంగాణ ఉద్యమం దాక ముందుండి ఆయన నడిపించారు అని చెప్పారు. కార్మికులను, చేతివృత్తుల వారిని సమీకరించి సహకార రంగం పరిధి లోకి తీసుకొచ్చారు అని అన్నారు. బీసీల స్థితిగతులను అధ్యయనం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన కాకా కాలేల్కర్ కమిటీ, మండల కమిషన్లకు జనాభా దామాషా ప్రకారం రేజర్వేషన్లతో పాటు రాజ్యాధికారంలో బీసీలకు వాటా దక్కేలా చూడాలని నివేదించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏం పీ ఓ వేంకటేశ్వర రావు, కంప్యూటర్ ఆపరేటర్లు యక్కండి కొండారెడ్డి, మలకం లలిత, పర్షిక సరస్వతి, సుతారి గోపాల్, భాను ప్రసాద్, మిషన్ భగీరథ కార్మికులు, ఉప్పాక వాల్ ఆపరేటర్ కె పవన్ పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

**నూతనకల్, విశాలభారతి:** తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు)చిల్పాకుంట్ల, నూతనకల్ మండలంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లంజపల్లి రమేష్, ఉపాధ్యక్షులుగా పగిండ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా బత్తుల హరికృష్ణ , సహాయ కార్యదర్శిగా గంట రామకృష్ణ, కోశాధికారిగా నర్సింగా ఉపేందర్ కమిటీ సభ్యులుగా సామ లింగారెడ్డి, ఆనంతుల సంపత్, కూసు ఉప్పలయ్య, బొడ్డుపల్లి ఉదయ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా కమిటీ సభ్యులు మొగుళ్ళ గోపాల్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో 16,000 మంది పైగా మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, వీరిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పర్మినెంట్ చేసి, కనీస వేతనాలను 26 వేల రూపాయలకు పెంచాలని కోరారు. ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు అర్ధాకలితో వారి కుటుంబ సభ్యులు అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచకపోవడం, ఈఎస్ఐ సౌకర్యం కల్పించకపోవడంతో కార్మికులు అనేక ఆవస్థలు పడుతున్నారని అన్నారు. మెరుగైన వేతనాల కోసం ఆందోళన చేసినప్పుడు కార్మిక వర్గాన్ని బెదిరింపులకు గురి చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రచ్చ రాము, సైదులు, కొత్వాలా మహేష్, సైదులు ,రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దొంగలు బాబోయ్ దొంగలు

- **పినపాకలో దొంగల బీభత్సం**
- **మూడు ఇళ్లల్లో చోరీ**



**పినపాక , విశాలభారతి:** మండలంలో గురువారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలోని మూడు ఇళ్లలో దొంగతనాలు జరిగాయి. పినపాక గ్రామానికి చెందిన విశ్వరూప చారి ఇంట్లో 7000 రూపాయల నగదుతో పాటు విలువైన వస్తువులు దొంగతనం చేశారు. అలాగే ఏలేటి సంజీవరెడ్డి ఇంట్లో బీరువాలు పగలగొట్టి విలువైన చీరలు నగదు దోచుకుని వెళ్లారు. కిరణ్ సరిత ఇళ్లల్లో వెండి విలువైన వస్తువులను దొంగతనం చేశారు. అనారోగ్య కారణంతో వీరు హాస్పిటల్ లో చికిత్స కోసం వెళ్లగా ఇంటికి తాళం వేసి ఉంచడం గమనించిన దుండగులు ఈ చోరీలకు పాల్పడినట్లుగా తెలుస్తుంది. గ్రామపంచాయతీ వైఫల్యం పూర్తిస్థాయిలో కనిపిస్తూ ఉంది. పిరపాక గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ సమీపంలోని ప్రధాన రహదారిపై వీధి దీపాలు వెలవకపోవడం ఒక పెను సమస్యగా మారింది. స్పెషల్ ఆఫీసర్ పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం గమనించిన బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ

**ధర్పల్లి, విశాల భారతి** ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం చైర్మన్ చెలిమెల మల్లికార్జున్ అధ్యక్షతన మహాజన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో సంతోష్ రెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు సంబంధించిన ఆదాయ, వ్యయాలు, ఇతర లావాదేవీలపై నివేదిక చదివి వినిపించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి మాట్లాడుతూ.. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. గతంలో తీసుకున్న రుణాలకు చెల్లిస్తే కొత్తగా రుణాలు తీసుకునే వారికి అవకాశం ఉంటుందని కావున రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా జాగ్రత్త తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ గున్నయ్య, ప్రేమలత, సొసైటీ కార్యదర్శి సంతోష్ రెడ్డి, డైరెక్టర్లు పోతరాజు, శ్రీనివాస్, సలేహా బేగం, బాలు, మహేందర్, ప్రేమలత, విట్టల్, రమేష్, రఘు, నౌసీ,మిట్టపల్లి గంగారెడ్డి ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి

- **వల్లపు దాసు సాయికుమార్**

**సూర్యాపేట, విశాల భారతి** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని 8వ వార్డులో జరిగిన సిపిఎం పార్టీ శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చి9 నెలలు అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని నేటికీ అమలు చేసిన పాపాన పోలేదన్నారు. 100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ నేటికీ పూర్తి చేయలేకపోయారని, అనేక మంది అర్హత కలిగిన రైతులు మాకు కాక ఇబ్బందులు పడుతున్నారని ఆవేద వ్యక్తం చేశారు. పేదలకు ఇస్తామన్న హామీలు అమలు చేయకుంటే ప్రజా పోరాటాలకు సిద్ధం అవుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న అప్రజాస్వామిక విధానాలను తిప్పి కొట్టాలని కోరారు. దేశ భవిష్యత్తును మార్చేది మార్క్సిజమేనని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ప్రజలు సిద్ధం కావాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఎం పార్టీ 8వ వార్డు శాఖ కార్యదర్శిగా టేకుల సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మరిపెల్లి వెంకన్న, గోరుగంటి రమేష్, మరి పెల్లి రేణుక, బత్తినివెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ వర్కర్ల కనీస వేతనాలను రూ .26 వేలకు పెంచాలి

- **ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య**

**నూతనకల్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్ల కనీస వేతనాలను 26 వేల రూపాయలకు పెంచాలని ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. స్థానిక నూతనకల్ మండల కేంద్రంలో ఈనెల 30న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా, ర్యాలీ లో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కరపత్రంను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గంటా నాగయ్య పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ వ్యవస్థను పెంచి పోషిస్తూ, అతి తక్కువ వేతనాలను చెల్లిస్తూ కనీస వేతనాలను అమలు చేయకుండా పని చేయుచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల కు ముందు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. కేజీబీవిలు స్థాపించినప్పటి నుండి మహిళా కార్మికులు పనిచేస్తున్న ఉద్యోగ భద్రత లేదని అన్నారు. మహిళల భద్రత, పరిరక్షణ, అభివృద్ధి గురించి గొప్పలు చెబుతున్న ప్రభుత్వాలు వారి కనీస వేతనాలను ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. 60 సంవత్సరాలు నిండిన వారిని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా తొలగిస్తున్నారని తక్షణమే గ్రాట్యుటీ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి,లలిత, సునంద, మంజులమ్మ, కవిత, ప్రమీల, మల్లికాంబ, తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నలు ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి

**ఆమనగల్లు విశాలభారతి :** ఆమనగల్లు సింగల్ విండో ద్వారా రైతన్నలకు కావలసిన ఎరువులు సిద్ధంగా ఉన్నాయని ఎరువులు అవసరం ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. శుక్రవారం ఆమనగల్లు సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ వెంకటేష్ ఆధ్వర్యంలో మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ మొదటి వారంలోని ఆమనగల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వరి క్వింటాలుకు రూ.2320 మద్దతు ధర పొందాలని ఆయన రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు గాను ప్రోత్సాహకంగా రూ.500 అందివ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. వ్యవసాయం ఉన్న రైతులకు ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షల వరకు రుణాలు అందివ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఐటీ రిటర్న్ కట్ట కున్న వ్యవసాయం పొలం ఉన్న రైతుల పిల్లల కోసం విద్యార్థుల పై చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్లే వారికి రూ.40 లక్షలు విద్య రుణాలు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు సద్వినియోపరుచుకోవాలని కోరారు. ఆమనగల్లు కడ్తాల్ మండలాలకు చెందిన 388 మంది రైతులు రుణమాఫీకి ఎంపికయ్యారని అందుకుగాను 215 మంది రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీనీ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అందుకుగాను రూ. 100,93,350 కోట్ల రుణమాఫీ జరిగిందని గుర్తు చేశారు. మిగతా 173 మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ త్వరలోనే ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆమనగల్ సింగల్ విండో ద్వారా రైతన్నలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. రైతన్నలకు ఎరువుల కోసం ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని నేరుగా సింగల్ విండో కార్యాలయానికి వచ్చి అవసరమైన ఎరువులను తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, డైరెక్టర్లు జోగు వీరయ్య, బి. వెంకటయ్య, సేవ్య, దొల్య, చేగూరి వెంకటేష్, శ్రీపాల్, గడిగే చెన్నమ్మ, ఎనమల జంగమ్మ, డిసిసిబి బ్యాంకు మేనేజర్ గోపాల్, సీఈఓ దేవేందర్, సిబ్బంది అల్లాజీ, పద్మాకర్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్టియు తెలంగాణ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**సైదాపూర్, విశాల భారతి** కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనె శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, సైదాపూర్ మండల అధ్యక్షులు నెల్లి ప్రవీణ్ జిల్లా బాధ్యులు శాంతి కుమార్ సింగ్, సిఆర్పి సోయం రమేష్, ఉపాధ్యాయులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇట్టి కార్యక్రమంలో గొని శ్రీనివాస్ మాట్లాడుతూ కేజీవీబీ ఉపాధ్యాయురాళ్ల, ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండి సమస్యలను రాష్ట్ర శాఖ దృష్టికి తీసుకువెళ్లి అన్ని విషయాలలో వారికి మేలులు కలిగేలాగా చూస్తానని ఈ సమక్షంలో హామీ ఇవ్వడం జరిగింది.



# పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలి

- **పోషకాహారం ఆరోగ్యానికి సహకారం**

**ఆమనగల్లు విశాలభారతి :** గర్భిణులు, బాలింతలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని డిడబ్ల్యూఓ పద్మజ సూచించారు. శుక్రవారం ఆమనగల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడిపిఓ శాంతిరేఖ ఆధ్వర్యంలో పోషకాహార మహోత్సవాలను నిర్వహించి పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ పోషకాలతోనే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని అన్నారు. బాలింతలు గర్భిణీలు చిన్నారులకు విధిగా పౌష్టికాహారం అందించాలన్నారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీల ద్వారా అందించే ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. శిశువుకు తల్లిపాలు తప్పక పట్టించాలన్నారు. గర్భిణులు, బాలింతలు పోషక విలువ లు గల ఆహారాన్ని తీసుకుంటే బిడ్డ ఎదుగుదల బాగుంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పోషక విలువలు గల ఆహారాన్ని ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నదన్నారు. చిరుధాన్యాలు, ఆకు కూరల ఆవశ్యకత గురించి తెలియజేశారు. చిరుధాన్యాలు వాడటం వలన గర్భిణులు, బాలింతలలో రక్తహీనత నివారించవచ్చునని ఆరోగ్యవంతమైన బిడ్డను సమాజానికి అందిస్తామన్నారు. అధికారులు ఇచ్చే సలహాలు సూచనలు పాటించి ఆనందంగా ఉండాలన్నారు. అనంతరం సామూహికసీమంతాలు,అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రాంపాల్, వైస్ చైర్మెన్ దుర్గయ్య, తహసిల్దార్ లలిత, మెడికల్ ఆఫీసర్ మంజులదేవి,మున్సిపల్ కమిషనర్ వసంత, ఎంపీడీవో కుసుమ మాధురి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు




# కుక్కలు, కోతుల బెడద జాగ్రత్తలపై అవగాహన

**సైదాపూర్, విశాల భారతి** ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరిగిపోయిన కుక్కలు కోతుల బెడదకు సంబంధించి సైదాపూర్ మండలంలోని ఉపాధ్యాయులకు ప్రతి హై స్కూల్ నుండి అయిదుగురు విద్యార్థులకు సైదాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వన్యప్రాణుల సంరక్షణ, చట్టాలు కుక్కలు, కోతుల దాడి నివారణ, జంతువులపట్ల ప్రేమ, భయం నివారణ, చికిత్స సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ మధ్యకాలంలో చిన్న పిల్లలు వృద్ధులు ఎక్కువగా కుక్కలు, కోతుల బెడదకు గురవుతున్నారని ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ స్పెషల్ ఆఫీసర్ సౌమ్య, వెటర్నరీ డాక్టర్ డాక్టర్ విజయేందర్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, సెక్టోరల్ అధికారులు అశోక్ రెడ్డి ఆంజనేయులు ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# హైడ్రాతో పేదల బతుకులు చిద్రం

- **కేంద్ర ప్రభుత్వం స్పందించి హైడ్రాను ఆపాలి**
- **పంతంగి వీరస్వామి గౌడ్**

**సూర్యాపేట, విశాల భారతి** రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాతో నివాస గృహాలు కూల్చివేతకు గురైన పేదల బతుకులు చిద్రమవుతున్నాయని వెంటనే హైడ్రాను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు, తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవా అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ లో అధికారులు ఇళ్లను మార్కింగ్ చేయడానికి వస్తే స్థానిక ప్రజలు అడ్డుకున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లు కోల్పోవడంతో ఎంతోమంది నిరుపేదలు ప్రజలు దిక్కుతోచని పరిస్థితుల్లో నిరాశ్రయులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రజల కన్నీటికి కారణమయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో హైడ్రమాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడా నాయకుల ఆస్తులను కాపాడుతున్న రేవంత్ రెడ్డి పేదల ఇండ్లను కూల్చడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో హైడ్రా పేరుతో నిరుపేదల, ప్రజలపై జరుగుతున్న దాడులపై రాష్ట్ర ప్రతిపక్ష పార్టీల నాయకులతో పాటు కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ చొరవ తీసుకొని ప్రజలను కాపాడడంతోపాటు హైడ్రాను ఆపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, పట్టణ గౌరవ సలహాదారుడు మాది రెడ్డి గోపాల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటీ అంజయ్య గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు పట్టేటి కిరణ్, వెంకట్ రెడ్డి, పట్టణ కార్యదర్శి అయిత గాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, ఎండి రషీద్, శేఖర్,నీలయ పాల్గొన్నారు.



# పిడిఎస్యు సభ కరపత్రం ఆవిష్కరణ

- **డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్**

**నూతనకల్, విశాలభారతి:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు అర్థ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నేల 30 న తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే డివిజన్ సభ కరపత్రాలను నూతనకల్ మండల కేంద్రంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ మాటలాడతూ పిడిఎస్యు విద్యార్థి సంఘం గత 50 సంవత్సరాలుగా విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతుంది. కామ్రేడ్ జార్జి రెడ్డి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, కోలా శంకర్, యనాల వీరారెడ్డి, మారోజు వీరన్న, రంగవల్లి లాంటి అనేకమంది విద్యార్థి రత్నాలను పిడిఎస్యు కోల్పోయింది. ఉస్మానియా యూనివర్సిటీలో పుట్టిన పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర వివిధ రాష్ట్రలతో పాటు దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై పోరాడుతుంది అని అన్నారు. ఈ నెల 30 న తిరుమలగిరి జరిగే సభను విజయవంతం చేయడం కోసం వేలాదిమంది విద్యార్థులు తరలి రావలసిందిగా పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణలో పిడిఎస్యు నాయకులు అనిల్, శివ, సాయి, మని, రమేష్, రాజ్, తదితరులు పాలుగోన్నారు.



# కొండ లక్ష్మణ్ బాపూజీ అడుగుజాడల్లో నడవాలి

- **కొండ లక్ష్మణ్ బాపూజీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి**

**ధర్పల్లి విశాల భారతి** ధర్పల్లి మండల కేంద్రంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పాము నారాయణ మాట్లాడుతూ..ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు ధర్పల్లి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం భవనం ఆవరణలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకై తన మంత్రి పదవిని వదులుకున్న పద్మశాలి ముద్దుబిడ్డ కొండ లక్ష్మణ్ బాపూజీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. యువకులు ఆయన అడుగుజాడలు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చిలుక రాజు, వీడీసీ చైర్మన్ మహేందర్, తాళ్ల రామ్ చందర్, బిల్ల పురుషోత్తం నవీన్,రవి,విష్ణు, దువ్వ భూమేష్, శ్రీనివాస్, అంకం ఆనంద్,నారాయణ, గుండుక శంకర్ ,సబ్బని గంగాధర్, చిలుక నరేష్, రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు చెలిమిల నర్సయ్య, చిన్నారెడ్డి, శ్రీనివాస్,సురేందర్, గౌడ్,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశస్త యాప్ పై అవగాహన

**మణుగూరు, విశాలభారతి:** ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ప్రశస్త యాప్ పై అవగాహన పెంపొందించుకోవాలని మణుగూరు మండలం విద్యాశాఖ అధికారిని స్వర్ణ జ్యోతి సూచించారు. శుక్రవారం నాడు మణుగూరు పట్టణంలోని జడ్పీకో ఎడ్యుకేషన్ పాఠశాలలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రశస్త యాప్ పై శిక్షణ తరగతులు మూడవరోజు నిర్వహించారు. దివ్యాంగ పిల్లలను స్క్రీనింగ్ పరీక్ష ద్వారా గుర్తించేందుకుగాను ఈ యాప్ రూపొందించడం జరిగినది అని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు గురుకుల పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ పిల్లలందరినీ గుర్తించ వచ్చునన్నారు శిక్షణా తరగతులకు హాజరై ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ కో ఎడ్యుకేషన్ ప్రధానోపాధ్యాయురాలు జి నాగశ్రీ, నూతన ఎంఈఓ స్వర్ణ జ్యోతి. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రత్యేక విషయ నిపుణులు ఎస్ నాగశ్రీ, వీరు శ్యామ్ నాయక్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు చిరస్మరణీయం

- **తాసిల్దార్ రాఘవరెడ్డి, సిఐ సతీష్ కుమార్**

**మణుగూరు, విశాలభారతి:** పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమితి సింగారం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ముందు ఏర్పాటుచేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిదులుగా మణుగూరు ఎమ్మార్వో , రాఘవరెడ్డి, సిఐ సతీష్ కుమార్, ఎంపీడీవో టీ శ్రీనివాసరావు, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రాఘవరెడ్డి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగం గురించి మనం ఎంత చెప్పుకున్నా తక్కువే అని అన్నారు. తన పదవిని అలాగే ఇంటిని సైతం త్యాగం చేసిన మహానేత అని అన్నారు. నేటితరం పిల్లలకు ఆనాటి మహానుభావుల త్యాగాలను తెలియజేయాలని నేడు మనం ఈరోజు స్వేచ్ఛ వాయువును పిలుస్తున్నామంటే వారి పోరాట పట్టిమ, వారి ప్రాణ త్యాగాలే కారణమని అన్నారు. నేటి తరం పిల్లలు సైన్సు టెక్నాలజీ అంటూ చరిత్రను వదిలేస్తున్నారని చరిత్రను కూడా వాటితో సమానంగా చూడాలని అన్నారు. ఆనాడు కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహానుభావులు ఎందరో త్యాగదనుల ఫలితమే మనం స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నాం కాబట్టి వారు త్యాగాలను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఏర్పాటుచేసిన పద్మశాలి సంఘం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు అన్ని కుల సంఘాల నాయకులు, అన్ని పార్టీల నాయకులు, పద్మశాలీ సంఘం నాయకులు బంధువులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను, కృషిని గుర్తుంచుకోవాలి

- **కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట, విశాల భారతి** తెలంగాణ ప్రజల అభివృద్ధి ఆకాంక్షలను నెరవేర్చిన ప్రజాసేవ పారాయణుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల అభివృద్ధి కొరకు, ఆశయాల కోసం ఎంతో కృషి చేశారని, తెలంగాణ వెనుకబాటుతనాన్ని రూపుమాపడానికి దిశ నిర్దేశం చేశారని, ప్రజల మౌలిక సౌకర్యాలు, ఆర్థికంగా బలపడాలని ఎన్నో పోరాటాలు చేశారని ఆయన పోరాటాల వలన తెలంగాణ గతంలో ఎలాగ ఉందో, ప్రస్తుతం తెలంగాణ ఎలా ఉందో తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులు తెలంగాణ చరిత్ర, పోరాటాలు, త్యాగాలు గురించి తెలుసుకోవాలని, అట్టి ఆశయాలను, కృషిని ఎప్పుడు గుర్తుంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను, కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనసూర్య, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి లత, కలెక్టరేట్ సూపర్డెంట్ పద్మారావు, బి.సి జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహా, బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ, సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జుట్టుకొండ సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పట్ల శ్రీరాములు, పెరిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రాంబాబు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు గోగుల రమేష్, గండూరి రమేష్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పాశం అనంతరావు, మాల మహానాడు అధ్యక్షులు తల్లమల్ల హసేన్, బీసీ ఉద్యోగ సంఘం నాయకులు బెల్లంకొండ రామ్మూర్తి, టీఎన్జీవో జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బట్టు గోపి, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**ధర్పల్లి విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గత పది సంవత్సరాల నుండి ఉపాధ్యాయులు ఆదర్శ పాఠశాలలో తమ సేవలను అందిస్తూ ఇప్పుడు బదిలీపై వేరే చోటికి వెళ్లిన సందర్భంగా.. శుక్రవారం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ అధ్యాపక బృందాన్ని విద్యార్థులు ఎస్ఎంసి, పిటిఏ లు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర సాహెబ్ మాట్లాడుతూ.. 2013 సంవత్సరంలో అరకొరక వాసనతో 250 విద్యార్థులతో ప్రారంభించి ప్రస్తుతం 850 మంది విద్యార్థులుతో అన్ని వసతులు గల పాఠశాలగా మార్పు చెందిందని, అలాగే ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పట్ల చూపించిన శ్రద్ధ, అభిమానాలు తలుచుకొని కన్నీటితో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ చెలిమెల శ్రీనివాస్, పాల్గి గంగాదాస్, వెంకట్, ఉపాధ్యాయులు విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ బ్యాంకులో రూ.400 కోట్ల వ్యాపారం

- **బ్యాంకు రైతులకు బోనస్ రూ.3 కోట్లు**



**భీమదేవరపల్లి, విశాల భారతి** ముల్కనూర్ సహకార బ్యాంకులో 2024 సంవత్సరంలో వరి దాన్యం సేకరణ, బియ్యం అమ్మకాలు, వరిసీడ్ విత్త నాల అమ్మకాలు, పత్తి కొనుగోళ్లు తదితర అంశాల్లో రూ.400 కోట్ల వ్యాపారం నిర్వహించామని, ఈ సంవత్సరంకు రూ.7 కోట్ల ఎనిమిది లక్షల నికర లాభం వచ్చినట్లు ముల్కనూర్ బ్యాంకు అధ్యక్షుడు అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం మండలంలోని ముల్కనూర్ బ్యాంకులో 68వ వార్షిక మహాసభ బ్యాంకు అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు 68వ వార్షిక నివేదిక లోన్ మేనేజర్ రాజమౌళి సభకు వివరించారు. అనంతరం బ్యాంకు అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి బ్యాంకు అభివృద్ధి పనులను వివరించారు. 1136 బ్యాంకు సభ్యుల పిల్లలకు స్కాలర్షిప్ లు రూ. 90 లక్షలు, కళ్ల ఆపరేషన్ కోసం రూ.కోటి 88 లక్షలు, వృద్ధాప్య పింఛన్ రూ.60 లక్షలు, రైతులు మరణించిన పంట అప్పు మాఫీ కింద 168మంది రైతులకు రూ. కోటి రూపాయలు, దహన సంస్కారాల కింద రూ.26 లక్షలు,చెల్లించామన్నారు. రుణమాఫీ కోసం రైతులకు 72 కోట్ల ప్రతిపాదనలు పంపగా 42 కోట్ల వరకు మాఫీ వచ్చినట్లు మిగతా సభ్యుల వివరాలు అధికారుల దృష్టికి తీసుకుపోయామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్ మారుపాటి రాం రెడ్డి, ఉపాధ్యక్షులు కదారి ఆదాం, బ్యాంక్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



# ఇందల్వాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహా జనసభ

- **సీఈవో డౌన్ డౌన్ అంటూ రైతుల ఆందోళన**
- **51జీవో ప్రకారం ఎంక్వయిరీ చేయించాలని రైతుల ఆందోళన**

**ఇందల్వాయి విశాల భారతి:** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన రైతులతో సమావేశం నిర్వహించారు. పలు తీర్మానాలు చైర్మన్ సమక్షంలో లావాదేవీలకు సంబంధించిన పట్టికలు చదివి వినిపించారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పూర్తిస్థాయిలో 51 జిఓ ప్రకారము రుణమాఫీ చేయిస్తానని చైర్మన్ చెప్పడమైనది. సీఈవో రతన్ రైతులతో అమర్యాదగా, దురుసుగా ప్రవర్తిస్తున్నారని మహాసభలో రైతులు తమ బాధను వ్యక్తం చేశారు. అలాగే కొందరు రైతులకు ఇప్పటివరకు రైతు రుణమాఫీ వివరాలను పూర్తిస్థాయిలో అధికారులకు పంపకపోవడమే రుణమాఫీ కాకపోవడానికి కారణమని, సీఈఓ పై శుక్రవారం ఉదయం మహాసభలో రైతులు పెద్ద మొత్తంలో హాజరై తిరగబడి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన లావాదేవీలు రైతులకు తెలువకపోవడం దీనివలన రైతులు ఎంతో నష్టపరుస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి, ఎన్డీసీసీబీ డైరెక్టర్ ఆనంద్, దాసు,వైస్ చైర్మన్ మారుతి,గంగారెడ్డి మల్లారెడ్డి, నామాల గంగారం,విడిసి చైర్మన్జితేందర్ సీఈవో రతన్,సిబ్బంది, రైతులుబొట్టు శ్రీను,వచర్ మల్లయ్య,జెగ్గ రాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి 'టీపీఆర్' నివాళి



**పటాన్ చెరు, విశాలభారతి** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతిని శుక్రవారం అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పోరాటయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, ప్రతి ఒక్కరూ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణ ,మున్సిపల్ ఆర్ ఓ మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు నల్ల సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గీతం హాస్టల్లో విద్యార్థిని ఆత్మహత్య



**పటాన్ చెరు,విశాలభారతి** పటాన్ చెరు మండలం రుద్రారంలోని గీతం యూనివర్సిటీలో విద్యార్థిని హాస్టల్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. సాటి విద్యార్థులు పటాన్ చెరు పోలీసులు కథనం ప్రకారం వివరాలివి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లాకు చెందిన నాగల్లి వర్ష (19) గీతం యూనివర్సిటీ బాలికల హాస్టల్లో ఉంటూ బీటెక్ సీఎస్ ఈ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయం 8 గంటలకే కాలేజీకి వచ్చిన వర్ష 10 గంటల సమయంలో తిరిగి హాస్టల్ కు చేరుకుంది. అనంతరం మరో పర్యాయం కాలేజీకి వెళ్లి మళ్లీ హాస్టల్ కి చేరుకుని తన గదిలో ఫ్యానుకు బెడ్ షీట్ తో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. హాస్టల్ కి వచ్చిన రూమ్మేట్స్ జరిగిన సంఘటన గురించి యూనివర్సిటీ యజమాన్యానికి తెలిపారు. దీంతో వారు పటాన్ చెరు పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పటాన్ చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి సంఘటనా స్థలంలో పూర్తి వివరాలు సేకరించి మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ సభ్యులు వచ్చిన తర్వాతనే ఆత్మహత్యకు గల కారణాలు తెలుస్తాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



# మానవత్వం చూటుకున్న ఎస్ఐ సురేష్

**నర్సింహులపేట, విశాలభారతి**: బొజ్జన్నపేట గ్రామ శివారు బిమ్లు తండాకు చెందిన బాణోత్ సురేష్ ఇటీవలి కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎస్ఐ సురేష్ మృతిని కుటుంబానికి కింట బియ్యం మరియు నిత్యవసర సరుకులు వారి ఇంటికి వెల్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు భానోత్ దస్ప నాయక్, పోలీస్ కానిస్టేబుల్ రమేష్ తదితరులు ఉన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

**పాలకీడు, విశాలభారతి:** మండల కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పాలకీడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మి సిబ్బంది తో కలిసి బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ నిరంకుశ నిజాం పాలన వ్యతిరేక తెలంగాణ ఉద్యమనాయకులలో ప్రముఖులు అని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీ లక్ష్మి, ఎంపీవో కే. వీరయ్య, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది, మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొని నివాళి అర్పించారు.



# అడవుల పెంపకానికి సీడ్ బాల్స్ తయారీ

**కల్వకుర్తి విశాల భారతి** అడవుల పెంపకానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు కల్వకుర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కోటి సీడ్ బాల్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు సీడ్ బాల్స్ ఆవశ్యకత తెలుపుతూ పదివేల సీడ్ బాల్స్ తయారు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ కల్వ హరికృష్ణ, రీజియన్ చైర్మన్ జూలూరి సత్యనారాయణ, జోన్ చైర్మెన్ కూన సంతోష్, వాసవి క్లబ్ ప్రెసిడెంటు చిదిరే శ్రీనివాసులు, జనరల్ సెక్రెటరీ కల్వ ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఎంజెఆర్ ఆర్థిక సాయం



**కల్వకుర్తి, విశాల భారతి** ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన శివ శంకర్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. మండల బిజెపి నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు కబడ్డీ కరాటే నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి తక్షణసాయంగా తన అనుచరులతో మృతుని కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో కొమ్ము శ్రీను, సందీప్ కుమార్, బండి మల్లేష్, రాచకొండ గోపి, వడ్డే జంగయ్య, మాజీ నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు హరీష్, సిద్ధార్థ తదితరులు ఉన్నారు.



# పేరు ఒకరిది పెత్తనం మరొకరిది

- సిఎ భార్య అయితే భర్త పెత్తనం
- శ్రీనిధి రుణాలను దారి మళ్లిస్తున్న సిఎలు.
- గ్రామాలలో మీటింగ్ ల ఊసే లేదు
- బయటికి వచ్చి చెప్పలేని పరిస్థితి

**డోర్నకల్, విశాలభారతి:** గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఉద్దేశంతోనే డ్వాక్రా సంఘాలు ఏర్పడ్డాయి. మహిళలందరూ ఒక సమూహంగా ఏర్పడి తమకు తము అభివృద్ధి చెందే ఉద్దేశంతో 1982లో ఇది కార్యరూపం దాల్చింది. డోర్నకల్ నియోజకవర్గ మండలాల్లో డ్వాక్రా సంఘాల సీఏలుగా భార్య పని చేస్తుంటే భర్త పెత్తనం చలాయించడం జరుగుతుంది. ప్రస్తుతం సమాజంలో డ్వాక్రా పాత్ర గణనీయం ఉంది. కానీ అదే అదునుగా సిఏలు నిరక్షరాస్యత, అవగాహన లేకపోవడం వల్ల డ్వాక్రా మహిళల దగ్గర నుంచి సిఏ లు డబ్బులు దండుకుంటున్నారు. ఒక గ్రామంలో ఒక సి ఏ కింద ఒకటి నుంచి 12 గ్రూపులు ఉంటాయి. ఆ గ్రూపులకు సంబంధించి ఒక వివో గా ఏర్పడి ఒక అధ్యక్షురాలిని నియమించుకొని, వీటన్నిటిని పర్యవేక్షించడానికి సీఏ గా విధులు నిర్వహిస్తుంటారు. వాళ్లు వివో అధ్యక్షురాలితో చేతులు కలుపుకొని శ్రీనిధి రుణాల డబ్బులను ముందే అధ్యక్షాలతోటి మాట్లాడుకొని లక్షకు 500 నుంచి 1000 రూపాయలు వసూలు చేస్తున్నారని గ్రామ మహిళా సంఘాల సభ్యుల మాట్లాడుకుంటున్నారు.

# బి.యన్.రెడ్డి నగర్ డివిజన్లో అక్రమ నిర్మాణాలు ఫుల్

- ప్రభుత్వాలతో పని లేదు.. నాకు నేనే ప్రభుత్వం, అంటున్న బిల్డర్
- అక్రమ నిర్మాణ దారులకు కొండంత అండదండలు కల్పిస్తున్న జి. హెచ్, ఎం.సి అధికారులు.
- నోటీసులతో కాలయాపన చేస్తున్న వైనం
- లక్షల్లో చేతులు మారినట్టు గుసగుసలు.
- బిల్డర్ నిర్మించే అక్రమ నిర్మాణాలకు చట్టం, నిబంధనలు వర్తించవా..?





**ఎల్బీనగర్,విశాలభారతి:** అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఎల్బీనగర్ జోన్ లో.. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు నిర్మాణాలపై పదుల సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నా.. ఏమాత్రం పట్టించుకోకుండా కాలయాపన చేయడం పరిపాటిగా మారిపోయింది.. అక్రమ నిర్మాణాలపై మీడియాలో కథనాల వస్తే వాటికి నోటీసులు ఇచ్చి హడావుడి చేయడం షరా మామూలే... ఉన్నతాధికారుల ఆదేశాలు ఉంటే అక్రమ నిర్వాణాలపై స్పెషల్ డ్రైవ్ చేసి కూల్చివేతలు అంటూ కాలయాపన చేస్తున్న వైనం, ఎల్బీనగర్ జోన్, సర్కిల్ 03, హయత్ నగర్ పరిధిలోని, బి ఎన్. రెడ్డి డివిజన్, సాగర్ లాంఫ్లెక్స్, రోడ్ నెంబర్ 6 నుండి రోడ్ నెంబర్ 7 మధ్యలో గల అక్రమ నిర్మాణాలు, సర్వే నెంబర్ 200/1 లో నాలుగు ఎలాంటి అనుమతులు లేకుండా తన ఇష్టానుసారంగా అక్రమ నిర్వాణాలు నిర్మిస్తున్నారు. నియము నిబంధనలతో నాకేంటి పని అనే విధంగా నేనింతే... నాకెవ్వరూ అడ్డులేదు.. నాకు ఓ స్థానిక ప్రజా ప్రతినిధి అండదండలు ఉన్నాయంటూ. ఓ బిల్డర్ అక్రమ నిర్మాణాలను నిర్మిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై పలు సార్లు జోనల్ కమిషనర్ కి రాత పూర్వకంగా ఫిర్యాదు ఉన్నాయి. ఈ అక్రమ నిర్మాణాలపై జి.హెచ్.ఎం.సి. సర్కిల్ 3, హయత్ నగర్ జి.హెచ్, ఎం.సి. టౌన్ ప్లానింగ్ ఏసిపిని వివరణ కోరగా నిర్మాణాలపై నోటీసులు ఇవ్వడం జరిగిందని, ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అక్రమ నిర్మాణాలు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు సుమారు ఆ నాలుగు అక్రమ నిర్మాణాలపై నోటీసులు ఇవ్వడం తప్ప అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.ఈ అక్రమ నిర్మాణాలపై మరో కథనం మీ ముందుకు



# చార్మి బ్యూటీ హబ్ ఘనంగా ప్రారంభోత్సవం

- ముఖ్యఅతిథి అశ్విని శ్రీ బిగ్ బాస్ జూనియర్ ఆర్టిస్ట్

**ఎల్బీనగర్ విశాలభారతి:** హయత్ నగర్ ప్రగతి నగర్ కాలనీ ప్లాట్ నెంబర్ 12 సి రోడ్ నెంబర్ వన్ ఏ లో అశ్విని బిగ్ బాస్ ఫ్రేమ్ చేతుల మీదుగా ఘనంగా శుక్రవారం జ్యోతి ప్రజ్వనా చేసి ప్రారంభించారు ముఖ్యఅతిథి మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న హయత్ నగర్ లో ఇంత చక్కటి సెలూన్ ప్రారంభోత్సవం కావడం ఇక్కడి ప్రజలందరి అదృష్టం ఎంతో దూరం వెళ్లకుండా అందుబాటులోకి తీసుకువచ్చిన యాజమాన్యాన్ని అభినందించారు మీరు ఆర్థికంగా బలోపేతం కావాలని మనసారా కోరుకుంటున్నాను మేనేజ్మెంట్ కవిత మాట్లాడుతూ మా షాపు యొక్క ప్రత్యేకతలు హెయిర్ డ్రా ఫేషియల్ మిడిల్ మేకప్ ఫేషియల్స్ హెయిర్ ట్రీట్మెంట్స్ పెడిక్యూర్ మనీ కేర్ మసాజ్ వాక్సింగ్ శారీ బాక్స్ ఫోల్డింగ్ మెహందీ నైల్ ఆర్ట్ శిక్షణ ఉంటుంది స్త్రీలకు మాత్రమే షాపు యొక్క ప్రత్యేకతలు అందుబాటులో ఉన్నాయి ఈ కార్యక్రమంలో బంధు మిత్రులు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కంటోన్మెంట్ లో స్వచ్ఛతాహి సేవ

- పరిసరాలను శుభ్రం చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**విశాలభారతి,కంటోన్మెంట్ :** పరిసాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్నియోజికవర్గం,న్యూ బోయిన్పల్లిలోని రామన్న కుంట చెరువు వద్ద కంటోన్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరులు ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించడానికి గాను పరిశుభ్రతను పాటించాలని సూచించారు. పౌరులు తాము నివసించే ఇళ్లతోపాటు వాటి పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రక్షణ శాఖ దక్షిణ కమాండ్ డైరెక్టర్ అమూల్ బి జగ్తాప్, కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయిక్, జాయింట్ సీఈఓ పల్లవి విజయ వంశీ , ఆరోగ్య విభాగ అధిపతి దేవేందర్ , పారిశుధ్య విభాగాధిపతి మహేందర్ , బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 'తెలంగాణ ఉద్యమానికి ఊపిరి లక్ష్మణ్ బాపూజీ'

**తుర్కయంజాల్, విశాలభారతి:** తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు ఊపిరిలూదిన మహనీయుడు కొండా లక్ష్మణ్బాపూజీ అని పద్మశాలీ సంఘం నేతలు అన్నారు. బాపూజీ 109వ జయంతి సందర్భంగా తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం పదవీ త్యాగం చేసి, పార్టీలకు అతీతంగా పోరాడిన వ్యక్తి బాపూజీ అని కొనియాడారు. ఆయన ఆశలు, ఆశయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలు అలుపెరగని కృషి చేశారన్నారు. బాపూజీ జీవితాంతం బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికే పాటుపడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, సీనియర్ నాయకులు పుల్లగుర్రం విజయానంద్రెడ్డి, పద్మశాలీ సంఘం నేతలు సంజీవరాయుడు, జెల్ల పర్వతాలు, కర్నాటి అశోక్, గంజి వెంకట మల్లిఖార్జున్, సంగెపు మార్కండేయ, మాకం రమేష్, సామల మహేష్,మునగపాటి సాంబశివ, కోట పాండు, పున్నహరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 'తెలంగాణ ఉద్యమ నేత బాపూజీకి ఘన నివాళులు'

**తుర్కయంజాల్, విశాలభారతి:** స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రత్యేక తెలంగాణ కోసం అహర్నిశలు పోరాడిన కొండా లక్ష్మణ్బాపూజీ జయంతి కార్యక్రమాన్ని తుర్కయంజాల్ మున్సిపల్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి కమిషనర్ అమరేందర్రెడ్డి, పలువురు కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ అమరేందర్రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం క్విట్ ఇండియా ఉద్యమంలో, వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్న మహనీయుడు లక్ష్మణ్బాపూజీ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 1969లో బాపూజీ మంత్రి పదవిని త్యాగం చేశారని గుర్తు చేశారు. నేటి యువతకు లక్ష్మణ్బాపూజీ జీవితం



ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొశికె ఐలయ్య, కుంట ఉదయశ్రీగోపాల్రెడ్డి, గుండా భాగ్యమ్మ ధన్రాజ్, రేవల్లె హరితాయాదగిరి, మేతరి అనురాధ దర్శన్, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ప్రాధాన్యతను తెలియజేస్తూ వారి ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీల సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అంగన్వాడి శాఖ ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన పోషన్ అభియాన్పోషణ మాసం కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం సామూహిక శ్రీమంతాలు, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోషకాహార లోపంతో ఎదుగుదలలేని పిల్లల సంఖ్య రోజు రోజుకి పెరుగుతోందని, తక్కువ బరువుతో పుట్టే పిల్లలు, బలహీనంగా ఉంటే గర్భిణీలు, మాత శిశు మరణాల సంఖ్య తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోందని తెలిపారు. గర్భిణీలకు, బాలింతలకు, కిషోర బాలికలకు పోషకాహార ప్రాధాన్యతను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, ఐసిడిఎస్ ప్రాజెక్టు మేనేజర్ సురేష్, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.



# దుర్గాదేవి కమిటీ ఎన్నిక

**భీమదేవరపల్లి, విశాల భారతి** మండలంలోని ముల్కనూర్ వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను జరుపుతున్నారు. ఈ మేరకు శుక్రవారం నూతన కమిటీని ఎన్నుకోగా బైరి రాంబాబు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇందులో కమిటీ సభ్యులుగా ఉడుత శ్రీనాథ్, శ్రీధర్, శ్రీకాంత్, జగన్, సదానందం, విజయ్, యుగంధర్, రాకేష్, రమేష్, రాజు, నాగరాజు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు మాట్లాడుతూ.. దుర్గాదేవి అమ్మావారిని భక్తులు దర్శించుకుని దీవెనలు పొందాలన్నారు.



# నవాబుపేట యువకులను బిఆర్ఎస్ నాయకులు కేసులతో వేధిస్తున్నారు

**చిగురుమామిడి, విశాల భారతి** చింత చచ్చిన పులుపు చావదు అన్న చందంగా బీఆర్ఎస్ నాయకుల తీరు ఉందని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ ప్రజలు మండిపడుతున్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న హయాంలో నోరు తెరిచిన వారిని.. గొంతెత్తిన వారిని.. ఉద్యమించిన వారిపై కేసులు పెట్టి జైలు పాలు చేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతిపక్షంలోనూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ కేసులోపై కఠినంగా వ్యవహరిస్తుండడంతో ప్రజల్లో ఆ పార్టీపై వ్యతిరేకతకు కారణమవుతోందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నాడు బిఆర్ఎస్ అక్రమాలు, అన్యాయాలపై నిరసన తెలిపిన ప్రజలపై కేసులు పెట్టించారని, ప్రభుత్వం పడిపోయినా కూడా ఆ ఆకేసులను వెనక్కి తీసుకోకుండా హింసిస్తూనే ఉన్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ప్రజలను కేసుల పేరిట కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని గ్రామయుకులు, కేసుల పాలైన వారి తల్లిదండ్రులు మండిపడుతున్నారు. హామీలు అమలు చేయని బీఆర్ఎస్ ప్రభుత్వంపై అప్పటి ప్రభుత్వంలో నవాబుపేట గ్రామస్థులు యువకులు నిరసన తెలిపారు. వీరిపై గ్రామ బిఆర్ఎస్ నాయకులు కేసులు పెట్టారు. నాటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే సతీష్ బాబు ప్రోద్బలంతోనే ఈ కేసులు పెట్టారని బాధితులు చెబుతున్నారు.అయితే ప్రభుత్వం మారినా కూడా కేసులను వెనక్కి తీసుకోవడం లేదని,నవాబుపేట యువకులను,ప్రజలను హింసిస్తూనే ఉన్నారని చెబుతున్నారు.కేసులపై కాంప్రమైజ్ కు రమ్మంటే.. 'మా ఎమ్మెల్యే చెబితేనే కేసులు వెనక్కి తీసుకుంటాం' అంటూ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పై నెట్టేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ హయాంలో పెట్టిన కేసులను వెనక్కి తీసుకొని నవాబు పేట ప్రజలను, యువకులను ఈ కేసుల బారి నుంచి తప్పించాలని గ్రామస్థులంతా ముక్తకంఠంతో కోరుతున్నారు.



# నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు లక్ష్మణ్ బాపూజీ

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా ఉప తహసిల్దార్ నవీన్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు స్వాతంత్ర్య సమరయోధుడు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమ నాయకుడని, తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం త్యజించిన నాయకుడని నవీన్ కుమార్ కొనియాడారు. వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రాజు, ఆంద్రయ్య, సిబ్బంది, తదితరులున్నారు.

# ఎల్ఓసి అందజేత




**బాల్కొండ, విశాల భారతి** భీమ్గల్ మండలం బడా భీంగల్ గ్రామానికి చెందిన దేవి జ్యోతి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. ఆమె వైద్యం కోసం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు. మంజూరు చేయించిన ఎల్ఓసి కాపీని కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.




# పర్యాటక రంగం పై అవగాహన ఉండాలి

- విద్యార్థులు చరిత్రను మరవద్దు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, విశాల భారతి** పర్యాటక రంగం, చరిత్ర పై విద్యార్థులు అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో అద్భుతమైన చారిత్రక సంపద ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చరిత్ర, సంస్కృతి తెలుసుకోవాలని సూచించారు. ప్రపంచ పర్యాటక సందర్భంగా పర్యాటకం పై నిర్వహించిన పోటీలనే కాకుండా వివిద సందర్భాలలో జిల్లా విద్యార్థులు మన సంప్రదాయాన్ని వివిద రూపంలో చూపించి అద్భుతమైన ప్రతిభ చూపిస్తున్నారని కొనియాడారు. గతంలో ఉన్న చరిత్రను మర్చిపోకుండా సంప్రదాయాన్ని, సంస్కృతిని కొనసాగించాలన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యాటకం శాంతి పై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ సర్టిఫికెట్లు అందించి అభినందించారు.

ఈ సందర్భంగా ఆవరణలో పెట్టిన ఫుడ్ స్టాల్ రుచిగా సూచిగా ఫుడ్ అందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్ కుమార్, డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్ ఏ. రమేష్ కుమార్,డీఐఈఓ బాను నాయక్ ,ఎస్ ఓ డి జనార్ధన్, డిఎస్ఓ ఎల్దేవరాజ్ ,జడ్జిలుగా రామ్ సుధీర్ రెడ్డి, ఎస్.కె రెహానా బేగం ,మల్లేశం ,డి. మల్లయ్య,ఉమారాణి పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన రాజకీయవేత్త ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ

- టీఎన్జీవో యూనియన్, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా ఎస్ ఎం హుస్సేని

**హైదారాబాద్,విశాలభారతి:** ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి ఉత్సవాలను టీఎన్జీవో యూనియన్, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేని గృహకల్ప కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర పటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండ లక్ష్మణ్ బాపూజీ కొమరం భీం జిల్లా వాంకాడి గ్రామంలో జన్మించారు. స్వాతంత్ర సమరయోధుడు, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారు. 1952లో ఆసిఫాబాద్ నుండి ఎన్నిక ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణపాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీ




యవేత్త అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు కే.ఆర్.రాజ్ కుమార్,సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, ఖాలీద్ అహ్మద్, ముఖీమ్ ఖురేషి, ఏపీఆర్ఓ మొహమ్మద్ వాహీద్, మొహమ్మద్ ముస్తఫా షరీఫ్,మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మాని, రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.



# గేమ్ చేంజర్'లో సెకండ్ సాంగ్ లో డాన్స్ సీక్వెన్స్‌తో దుమ్ము రేపిన రామ్ చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇప్పటికే విడుదలైన 'జరగండి జరగండి..' సాంగ్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు సెకండ్ సాంగ్‌గా 'రా మచ్చా మచ్చా..' రాకకు రంగం సిద్ధమైంది. లార్జర్ దేన్ లైఫ్ చిత్రాలతో ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసే స్టార్ డైరెక్టర్ శంకర్.. తనదైన స్టైల్లో గేమ్ చేంజర్ సెకండ్ సాంగ్‌ను చిత్రీకరించారు. మ్యూజికల్ సెన్సేషన్ తమన్ సంగీత సారథ్యంలో రూపొందిన 'రా మచ్చా మచ్చా..' సాంగ్ ప్రోమోను సెప్టెంబర్ 28న రిలీజ్ చేస్తున్నారు. సెప్టెంబర్ 30న పాట రిలీజ్ అవుతుంది. ఇండియన్ సినీ హిస్టరీలో నెవ్వర్ బిఫోర్ అనేలా ఎన్నో గొప్ప సినిమాలు, పాటలను చిత్రీకరించిన స్టార్ డైరెక్టర్ శంకర్ మరోసారి తన మార్క్‌ను గేమ్ చేంజర్‌లో సెకండ్ సాంగ్ చిత్రీకరణలో చూపించబోతున్నారు. ఏకంగా 1000కి పైగా జానపద కళాకారులు ఈ పాటలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి డాన్స్ చేయటం విశేషం. అది కూడా భిన్నత్వానికి ఏకత్వమైన మన దేశంలోని ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, వెస్ట్ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన జానపద కళాకారులు.. ఇందులో భాగమవటం విశేషం. ఈ సాంగ్ చిత్రీకరణకు సంబంధించిన విశేషాల గురించి డైరెక్టర్ శంకర్, మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ప్రత్యేకంగా మాట్లాడారు. స్టార్ డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ "గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, మ్యూజిక్ డైరెక్టర్ తమన్‌తో కలిసి గేమ్ చేంజర్ సినిమాకు వర్క్ చేయటం హ్యాపీగా ఉంది. నేను రామ్ చరణ్ కోసం ఓ ఇంట్రడక్షన్ సాంగ్ కావాలని తమన్‌ను అడిగాను. డిఫరెంట్‌గా చేద్దామని ఇద్దరం అనుకున్నాం. చాలా సేపు డిస్కషన్ చేసుకున్నాం. ఒకరి సలహాలను ఒకరు విన్నాం. రామ్ చరణ్ అద్భుతమైన డాన్సర్. గణేష్ ఆచార్యగారు ఈ పాటకు కొరియోగ్రఫీ అందించారు. చరణ్ అయితే ఓ బీజీఎంను సింగిల్ షాట్‌లో పూర్తి చేయటం విశేషం. ఇది చరణ్ ఫ్యాన్స్, సినీ లవర్స్‌కు ఓ ట్రీట్‌లా ఉంటుంది. లిరిసిస్ట్ అనంత్ శ్రీరామ్ పాటను సూపర్బ్‌గా రాశారు. దిల్ రాజు, శిరీష్‌గారు చాలా సపోర్ట్‌గా నిలిచారు" అన్నారు.

# 'అమరన్' నుంచి ఇందుగా సాయి పల్లవి

ప్రిన్స్ శివకార్తికేయన్ మల్టీలింగ్వల్ బయోగ్రాఫికల్ యాక్షన్ మూవీ 'అమరన్'. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఉలగనాయగన్ కమల్ హాసన్, R. మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మిస్తున్నారు. ఈ మూవీలో సాయి పల్లవి ఫిమేల్ లీడ్ గా నటిస్తున్నారు. ఇందు రెబెక్కా వర్గీస్‌గా సాయి పల్లవిని పరిచయం చేస్తూ, మేకర్స్ ఇంట్రో వీడియో రిలీజ్ చేశారు. ఇది ముకుంద్, ఇందుల ఎమోషనల్ జర్నీని అద్భుతమైన గ్లింప్స్ గా ప్రజెంట్ చేస్తోంది. రిపబ్లిక్ డే పరేడ్ సీక్వెన్స్ తో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. భారత ప్రధాని నరేంద్ర మోడీ, మాజీ US ప్రెసిడెంట్ బరాక్ ఒబామా వంటి ప్రముఖ వ్యక్తులతో పాటు ముకుంద్‌ను సత్కరిస్తున్న రియల్ ఫుటేజీని ప్రజెంట్ చేయడం మనసుని హత్తుకుంది. ఇందు పాత్రలో సాయి పల్లవి కట్టిపడేసింది. తన ప్రజెన్స్, పెర్ఫార్మెన్స్ తో ఇందు క్యారెక్టర్ కు అథెంటిసిటీ తీసుకొచ్చింది. సాయి పల్లవి, శివకార్తికేయన్ కెమిస్ట్రీ అదిరిపోయింది. ఇంట్రో వీడియో ప్రధానంగా సాయి పల్లవి క్యారెక్టర్ పై ఫోకస్ చేసింది.



# 'దేవర'ను ఇంతలా ఆదరిస్తోన్న అభిమానులకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు : నందమూరి కళ్యాణ్ రామ్



మ్యాన్ ఆఫ్ మాసెస్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహించారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ అయ్యింది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ సెలబ్రేషన్స్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో... చిత్ర దర్శకుడు కొరటాల శివ మాట్లాడుతూ ''ఇంత పెద్ద విజయాన్ని ఇచ్చిన తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. మూడేళ్ల కష్టమే దేవర సినిమా. నిన్న రాత్రి నుంచి ఇప్పటి వరకు ఫోన్ కాల్స్ వస్తున్నాయి. నా కెరీర్‌లో బెస్ట్ మూవీ అంటున్నారు. ఈ అవకాశం ఇచ్చిన ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్, సుధాకర్‌గారికి థాంక్స్. నా నటీనటులు, సాంకేతిక నిపుణులకు స్పెషల్ థాంక్స్. జాన్వీ, శ్రీకాంత్, సైఫ్ అలీఖాన్, రత్నవేలు, సాబు సిరిల్, అనిరుధ్ సహా అందరూ తమ సినిమాగా భావించి చివరి నిమిషం వరకు కష్టపడ్డారు. అందుకే సినిమాకు ఇంత మంచి సక్సెస్ దక్కింది. ఈ జర్నీలో భాగమైన అందరికీ థాంక్స్'' అన్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ ''మా అందరి నాలుగేళ్ల కష్టమే ఈ దేవర సినిమా. ప్రేక్షకులు చూపిస్తోన్న ఆదరాభిమానాలకు, ఇస్తున్న రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌కు ధన్యవాదాలు. నందమూరి అభిమానులకు మేమెప్పుడూ రుణపడి ఉంటాం. ఈ సినిమా కోసం కష్టపడిన కొరటాల శివగారికి థాంక్స్. శివగారు రాసిన కథకు సాబు సిరిల్‌గారు న్యాయం చేశారు. రెండేళ్లు కష్టపడ్డారాయన. ఎన్టీఆర్ ఇరగదీశాడు. మాటల్లేవు. నాకెంతో గర్వంగా ఉంది. తను వన్ మ్యాన్ షో చేశాడు. గూజ్ బమ్స్ వచ్చాయి. మరోసారి అందరికీ థాంక్స్'' అన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ ''టాలీవుడ్ స్టార్ హీరో సినిమా వస్తుందంటే తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, ఓవర్‌సీస్‌లోనూ పండుగ వాతావరణం ఉంటుంది. నేను రాత్రి షోకు వెళ్లాను. రాత్రంతా నిద్ర కూడా పోలేదు. అంత ఆతృతగా ఎదురు చూస్తున్నాను. ఈ సినిమాను ఆదరిస్తోన్న ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. కొరటాల శివగారు అండ్ టీమ్ మూడేళ్లు కష్టపడ్డారు. ఎంటైర్ టీమ్ డైరెక్టర్‌గారికి అండగా నిలబడ్డారు. ఎన్టీఆర్‌గారిని రెండు గంటల నలభై నిమిషాలు అలా చూస్తుండిపోయారు. సినిమాలో టెంపో అలా మెయిన్ టెయిన్ అవుతూ వచ్చింది. బిగ్గెస్ట్ ఓపెనింగ్ మూవీగా కలెక్షన్స్ వస్తున్నాయి. డే వన్ కలెక్షన్స్ పరంగా టాప్ 2 మూవీ అయ్యేలా ఉంది. మేకర్స్ ఆ వివరాలను ప్రకటిస్తారు. ఈ సినిమా ఇంత పెద్ద విజయాన్ని సాధించిందంటే కారణం ఎన్టీఆర్‌గారే కారణం. ఆయన ప్రెజన్స్ నుంచి ప్రతి సీన్‌లో హోల్డ్ చేస్తూ వచ్చారు. వన్ మ్యాన్ షోగా సినిమాను నిలబెట్టారు. ఈ మూవీని నైజాంలో రిలీజ్ చేసే అవకాశం ఇచ్చిన నిర్మాతలకు థాంక్స్'' అన్నారు.



# మాంగళ్య షాపింగ్ మాల్ ని ప్రారంభించిన సంయుక్త మీనన్



ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ మాంగళ్య షాపింగ్ మాల్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో మరింత విస్తరిస్తోంది. ప్రస్తుతం భాగ్యనగరంలో మాంగళ్య షాపింగ్ మాల్ వారి ప్రారంభోత్సవాల జాతర జరుగుతుంది. తాజాగా మరో ప్రతిష్టాత్మకమైన మాంగళ్య షాపింగ్ మాల్ హెచ్ పి పెట్రోల్ బంక్ పక్కన నార్సింగ్ మెయిన్ రోడ్డు నందు శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. ప్రముఖ హీరోయిన్ సంయుక్త మీనన్ చేతుల మీదుగా ఈ షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. నార్సింగ్ పరిసర ప్రాంతాలలో కనీవినీ ఎరుగని రీతిలో అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. పట్టు, ఫ్యాన్సీ, హై-ఫ్యాన్సీ, చుడీదార్స్, వెస్ట్రన్‌వేర్, మెన్స్ బ్రాండెడ్, కిడ్స్ వేర్, ఎథినిక్ వేర్‌లతో అంతర్జాతీయ షాపింగ్ అనుభూతిని ఇచ్చేలా భారీగా మాంగళ్య షాపింగ్ మాల్ ఏర్పాటు చేశారు. ఇది షాపింగ్ అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చే సరికొత్త రిటైల్ డెస్టినేషన్ అని, మార్కెట్ ధరల కన్నా తగ్గింపు ధరలకు అందిస్తున్నామని, ప్రారంభోత్సవ ఆఫర్లు మిస్ చేసుకోవద్దని.. స్టోర్ నిర్వాహకులు తెలియజేశారు.

# 'శ్వాగ్' నుంచి నాస్టాల్జిక్ మెలోడీ సాంగ్ రిలీజ్

బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ శ్రీవిష్ణు, హసిత్ గోలి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టిజి విశ్వ ప్రసాద్ 'రాజా రాజా చోర' సూపర్ హిట్ తర్వాత మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ 'శ్వాగ్' తో అలరించడానికి సిద్ధమౌతున్నారు. అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యుజ్ బజ్ క్రియేట్ చేసింది. గ్లింప్స్, టీజర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. వివేక్ సాగర్ కంపోజ్ చేసిన ఫస్ట్ సింగిల్ సింగరో సింగ, సెకండ్ సింగిల్- గువ్వ గూటి, థర్డ్ సింగిల్ ఇంగ్లాండు రాణి సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ నాస్టాల్జిక్ మెలోడీ 'నీలో నాలో' సాంగ్ ని రిలీజ్ చేశారు. వివేక్ సాగర్ ఈ సాంగ్ ని సోల్ ఫుల్, నాస్టాల్జిక్ మెలోడీగా స్కోర్ చేశారు. భువన చంద్ర మీనింగ్ ఫుల్ అండ్ క్యాచి లిరిక్స్ తో సాంగ్ ఇన్స్టంట్ చార్ట్ బస్టర్ గా నిలిచింది. రాజేష్ కృష్ణన్, అంజనా సౌమ్య మెస్మరైజింగ్ వోకల్స్ తో పాడిన ఈ సాంగ్ సెటప్, కాస్ట్యూమ్స్, కంపోజిషన్‌తో ఆడియన్స్ ని 80, 90s లలోకి తీసుకెళ్ళింది. పాటలో లీడ్ పెయిర్ శ్రీవిష్ణు, మీరా జాస్మిన్ కెమిస్ట్రీ అద్భుతంగా వుంది. ఈ మెలోడీ ట్రాక్ వారి ప్రేమకథని బ్యూటీఫుల్ గా ప్రజెంట్ చేస్తోంది.



# సమంత క్రేజీ లుక్.. పొట్టి డ్రెస్సులో ఇలా..

సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ సమంత చివరిగా గత ఏడాది 'ఖుషి' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా తర్వాత కొంతకాలం సినిమాలకి విరామం తీసుకొని శారీరకంగా, మానసికంగా స్ట్రెంత్ పెంచుకొని రంగంలోకి దిగింది. ఇప్పటికే రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో 'సిటాడెల్' ఇండియన్ వెర్షన్ సిరీస్ ని కంప్లీట్ చేసింది. ఆ వెబ్ సిరీస్ టీజర్ ఆగష్టులో రిలీజ్ అయ్యింది. ఇందులో అదిరిపోయే రేంజ్ లో యాక్షన్ సీక్వెన్స్ తో సమంత అదరగొట్టింది. సమంత మెస్మరైజింగ్ పెర్ఫార్మెన్స్ కి వరుణ్ ధావన్ యాక్షన్ కూడా తోడవడంతో 'సిటాడెల్: హనీ బనీ' పైన ఎక్స్ పెక్టేషన్స్ పెరిగాయి. నవంబర్ 7న ఈ సిరీస్ నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ కాబోతోంది. ఇదిలా ఉంటే హిందీలో మరో వెబ్ సిరీస్ కూడా సమంత మొదలెట్టిందనే టాక్ వినిపిస్తోంది. అయితే దానిపై అఫీషియల్ కన్ఫర్మేషన్ రాలేదు. క్యులర్ వాయిస్ తో జగన్ దీంతో పాటు హిందీలో కొన్ని సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయనే ప్రచారం నడుస్తోంది. సమంత తెలుగులో మాత్రం కొత్త సినిమాలేవీ మొదలెట్టలేదు. అయితే సామ్ ఇన్ స్టాగ్రామ్ లో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఏదో ఒక అప్డేట్ ఇన్ స్టా లో పంచుకుంటుంది. ఈ మధ్య హెల్త్ పాడ్ కాస్ట్ కూడా సమంత స్టార్ట్ చేసింది. అందులో చాలా రకాల అనారోగ్య సమస్యలపై హెల్త్ ఎక్స్ పెర్ట్స్ ని సమంత ఇంటర్వ్యూ చేస్తూ వాటికి సమాధానాలు తెలుసుకుంటోంది. ఇక ఆ వీడియోలను అమ్మడు ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తోంది. ఇవి బాగా వైరల్ అవుతున్నాయి. అందుకే మూవీస్ చేయకపోయిన సమంత సోషల్ మీడియాలో నిత్యం ట్రెండింగ్ లో ఉంటుంది. ఇదిలా ఉంటే తాజాగా సామ్ క్రేజీ లుక్స్ తో ఫోటో షూట్ ని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. షార్ట్ గౌను పైన సూట్ ధరించి అదిరిపోయే స్టిల్స్ తో ఉన్న ఈ ఫోటోలు ఫ్యాన్స్ ని ఇట్టే ఎట్రాక్ట్ చేశాయి. ఈ లుక్స్ లో సమంత గార్జియస్ గా ఉందనే మాట వినిపిస్తోంది. ఈ విధంగా అదిరిపోయే స్టన్నింగ్ లుక్స్ లో సమంతని తెరపై చూస్తే ప్రేక్షకులు ఫిదా అయిపోతారనే మాట వినిపిస్తోంది.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.